www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | ఆదివారం 01, ఫిబ్రవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 247 | పేజీలు: 08 | వెల: 5/-





## బడ్జెట్ ఆమోదంలో కాంగ్రెస్ విఫలం

- మరోమారు అమెరికాకు తప్పని షట్‌డౌన్

**వాషింగ్టన్,జనవరి31 (వార్త వేదిక సూర్య):** అమెరికా ప్రభుత్వం మరోసారి షట్ డౌన్ అయింది. 2026 బడ్జెట్ ఆమోదానికి విధించిన గడువు అర్ధరాత్రితో ముగియడంతో ప్రభుత్వ కార్యకలాపాలు పాక్షికంగా నిలిచి పోనున్నట్లు అంత ర్జాతీయ మీడియా శనివారం వెల్లడిం చింది. అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపా దనలను

మిగతా 2లో..



## మహా ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణం

- శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నిక
- కార్యక్రమానికి దూరంగా శరద్ పవార్, సుప్రియా సూలె
- అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ


**ముంబై,జనవరి31(వార్త వేదిక సూర్య):** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత, రాజ్యసభ ఎంపీ, దివంగత అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా శనివారంనాడు ప్రమాణస్వీకారం చేశారు. ముంబైలోని లోక్‌భవన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, మరో ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, మహాయుతి

మిగతా 2లో..

# నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

- ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసంగం
- ప్రవేశ పెట్టనున్న నిర్మలాసీతారామన్
- ఆదాయపు పన్ను మినహాయింపులపైనే అందరి చూపు

**న్యూఢిల్లీ,జనవరి31(వార్త వేదిక సూర్య):** కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది. అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం, పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం. వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయెుచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉపయోగ పడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందుబాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు. అయితే తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఒక ముఖ్యమైన నిర్ణయం అవుతుంది. విద్యా, గృహ ఖర్చులు, రోజువారీ జీవన వ్యయాలను నిర్వహించే కుటుంబాలకు ఈ మార్పులు ఆర్థికంగా ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని అందించవచ్చు. 2026లో ఆదాయపు పన్ను నియమాల మార్పు నుంచి సీనియర్ సిటిజన్లు కూడా ప్రయోజనం పొందవచ్చు. ముఖ్యంగా పెన్షన్ ఆదాయం, వాటి వడ్డీ ఆదాయాలపై సరళీకృత పన్ను విధించడం



ద్వారా పన్ను దాఖలును సులభతరం చేస్తాయి. ఏది ఏమైనప్పటికీ.. ట్యాక్స్ ప్లేయర్లకు కేంద్రం శుభవార్త చెప్పనుందని ఆర్థిక నిపుణులు బలంగా చెబుతున్నారు. గత సంవత్సరం ప్రవేశ పెట్టిన పన్ను విధానం పెద్దగా ప్రయోజనకారిగా లేదన్న విమర్శలు వచ్చాయి.

## జీహెచ్ఎంసీ బడ్జెట్‌కు ఆమోదం

- రూ.11,460 కోట్ల బడ్జెట్ ప్రకటన
- ఫిబ్రవరి 10తో ముగియనున్న పదవీకాలం

**హైదరాబాద్,జనవరి31(వార్త వేదిక సూర్య):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలక మండలి 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం




తెలిపింది. గ్రేటర్ పదవీకాలం ఫిబ్రవరి 10తో ముగియనుంది. ఈ నేపథ్యంలో శనివారం చివరి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో వివిధ పార్టీల

మిగతా 2లో..

## బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి

- గతంలో లాగా కాకుండా కేటాయింపులు పెరగాలి
- అన్యయాం జరిగితే బిజెపి ఎంపిలదే బాధ్యత
- మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,జనవరి31(వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో తెలంగాణను నిర్లక్ష్యం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఉందన్నారు. దానిని సరిదిద్ది కేటాయింపులు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణపై బడ్జెట్‌లో వివక్షత చూపిస్తే బీజేపీ ఎంపీలే బాధ్యత వహించాలని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఈ పౌర్ణమి తెలంగాణకు వెలుగులు తెస్తుందా..?, చీకటి ఇస్తుందా..? చూడాలని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రతిసారీ తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు, ఉద్యమం పట్ల ప్రధాని నరేంద్రమోదీకి వ్యతిరేకత ఉందన్నారు.



రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన వంటి తెలంగాణ ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ విషయంపై కేంద్రానికి, బీజేపీకి చివరిసారిగా గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్ర విద్యాసంస్థల స్థాపనకు మోదీ ప్రభుత్వం సహకరించాలని కోరారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు తెలంగాణకి వస్తే తాము గౌరవంగా కలుస్తున్నామని ప్రస్తావించారు. పక్క రాష్ట్రాలకి నిధులు కేటాయిస్తే తాము తప్పు పట్టడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## కెసిఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు..?

- పోలీసుల అత్యుత్సాహం ఎవరి కోసం
- తెలంగాణ తెచ్చిన పెద్దాయననే అవమానిస్తారా
- ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్..?

**హైదరాబాద్,జనవరి31(వార్త వేదిక సూర్య):** మాజీ ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ రెండోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసును నందినగర్‌లోని ఆయన నివాసం గోడకు అతికిం చడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. 'ఎక్స్' వేదికగా

మిగతా 2లో..





## ముగిసిన జనజాతర

- గద్దెలు వీడిన అమ్మవార్లు
- చిలకలగుట్ట చేరిన సమ్మక్క
- జయజయధ్వానాలతో వీడ్కోలు
- ఇళ్లకు పయనమైన భక్త జనం

**మేడారం,జనవరి31 (వార్త వేదిక సూర్య):** మేడారం గద్దెపై కొలువై.. మూడు రోజులుగా పూజలందుకున్న సమ్మక్క తల్లిని భక్తుల జయజయధ్వానాల నడుమ పూజారులు వన ప్రవేశం చేయించారు. శనివారం సాయంత్రం నిర్వహించిన ఈ వేడుక ఆద్యంతం ఉద్వేగభరితంగా సాగింది. అమ్మవారిని సాగనంపే క్రతువులో గిరిజన సంప్రదాయ సంగీత వాయిద్యాల చప్పుళ్లు.. కొమ్ముబూర శబ్దాలకు భక్తులు నృత్యాలు చేస్తుండగా.. శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు.

మిగతా 2లో..

## సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు

- నందినగర్ ఇంటికి నోటీసులు ఎలా అతికిస్తారు
- అయినా మీకు విచారించే అధికారం లేదు
- ఎర్రవెల్లిలో అందుబాటులో ఉంటానని చెప్పాను
- నేరుగా నోటీసులు ఇవ్వకుండా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడ్డారు
- ఎసిపికి తనను విచారించే అధికారమే లేదు
- జూబ్లీహిల్స్ ఎసిపికి మాజీ సిఎం కెసిఆర్ లేఖ
- నేటి విచారణకు అందుబాటులో ఉంటానని వెల్లడి



**హైదరాబాద్,జనవరి31(వార్త వేదిక సూర్య):** జూబ్లీహిల్స్ ఏసీపీకి తనను విచారించే అధికార పరిధి లేదని మాజీ సిఎం కేసీఆర్ పేర్కొన్నారు. నోటీసుల జారీలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పోలీసులు ఉల్లంఘించారని ఆరోపించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఆరు పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. క్రైమ్ నంబర్ 243/2024 విచారణకు సంబంధించి తన వివరణను ఈ లేఖలో వివరించారు. ముఖ్యంగా నందినగర్ నివాసం గోడపై

మిగతా 2లో..




www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# గోదావరి పుష్కరాలకు సిద్ధం కండి

- పుష్కరఘాట్లు, రహదారుల విస్తరణపై దృష్టి
- త్వరితగతిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి
- దేవాలయాల్లో వసతులపై దృష్టి పెట్టి ముందుకు సాగాలి
- రాష్ట్రంలో రోడ్ల నిర్వహ; మరమ్మత్తులకు పెద్దపీట
- 2036 ఒలింపిక్స్ నాటికి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దాలి
- విజన్ 2047 లక్ష్య సాధనలో భాగంగా వివిధ శాఖల అధికారులతో సిఎస్ సమీక్ష



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాలకు పుష్కర ఘాట్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ఇతర మౌలిక వసతుల కల్పనకు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు అధికారులను ఆదేశించారు. గోదావరి నది తీరంలో దాదాపు 69 ప్రాంతాలలో 74 పుష్కర ఘాట్లను గుర్తించామని అధికారులు తెలిపారు. త్వరితగతిన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి తగు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను సి.ఎస్ ఆదేశించారు. విజన్ 2047 లక్ష్య సాధనలో భాగంగా ఈ రోజు రెవెన్యూ, దేవాదాయ, పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీస్ లు, రవాణా, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలపై డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఉన్నతాధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. దేవాదాయ శాఖ పరిధిలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధి, సౌకర్యాల కల్పన, పరిపాలన వ్యవస్థ పై సమీక్షించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. రాష్ట్రంలోని ఇతర ప్రముఖ దేవాలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, భక్తులకు అందిస్తున్న వసతులు, భద్రత, పారిశుద్ధ్యం, ప్రసాదాల పంపిణీ, రవాణా సౌకర్యాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా యాదగిరిగుట్ట, వేములవాడ, భక్తుల రద్దీ ఉండే ఇతర ఆలయాల్లో దర్శన క్యూల నిర్వహణ, పార్కింగ్, త్రాగునీరు, టాయిలేట్స్, పరిసరాల పరిశుభ్రత నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ డిపార్ట్మెంట్ ద్వారా చేనేత కళాకారులకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సహించాలని సూచించారు. రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల శాఖ సమీక్షా సమావేశంలో భూ భారతి రికార్డుల నిర్వహణ, రైతులకు అందిస్తున్న సేవలు, భూ సర్వేలు, సబ్ రిజిస్ట్రార్ల కార్యాలయ భవనాల నిర్మాణం, ఇ-ఫైలింగ్, లైసెన్స్ సర్వేయర్లు, 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యసాధన, తదితర అంశాలపై సమీక్షించారు. క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, సెట్విన్, రాష్ట్ర మ్యూజియమ్స్ అభివృద్ధి, ఆయా శాఖల పనితీరుపై సి.ఎస్ సమీక్షించారు. ప్రస్తుత కార్యక్రమాల అమలు స్థితి, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికల, తెలంగాణ 2047 విజన్ లక్ష్య సాధన పై విస్తృతంగా చర్చించారు. ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో రాబోయే 2036 ఒలింపిక్స్ నాటికి రాష్ట్రంలో అంతర్జాతీయ క్రీడాకారులను అధిక సంఖ్యలో తయారు చేసే విధంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ విధంగా క్రీడల అభివృద్ధికి యువతను గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడల వైపు మరింత ఆకర్షించే విధంగా విధానాలను రూపొందించాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. యువజన సర్వీసులు శాఖ ద్వారా అమలు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ శిక్షణ, యువత సంక్షేమ కార్యక్రమాలు లక్ష్య సాధనలో ఉండేలా పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. ముఖ్యంగా యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రోత్సహించే విధంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. క్రీడాకారులకు అందిస్తున్న శిక్షణ, కోచింగ్ సదుపాయాలు, ప్రోత్సాహకాలు, అవార్డులు, ఆర్థిక సహాయంపై సమీక్ష జరిపి ప్రతిభావంతులైన క్రీడాకారులను మరింతగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎం కప్ వాట్సాప్ యాప్ ను ఆవిష్కరించారు. పర్యాటక రంగంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న చారిత్రాత్మక ప్రదే శాలను అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించాలని అన్నారు. రవాణా, రోడ్లు భవనాలు శాఖ సమావేశంలో రాష్ట్ర రహదారుల నిర్మాణం, నిర్వహణ, ప్రభుత్వ భవనాల నిర్మాణ పురోగతి, నాణ్యత ప్రమాణాలు, ప్రజలకు అందిస్తున్న సేవల సామర్థ్యం తదితర అంశాలపై ప్రధాన కార్యదర్శి సమగ్రంగా సమీక్షించారు. రహదారుల అభివృద్ధి రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కీలకమని, ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలను అనుసంధానించే రహదారుల పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ విభాగంలో చేపట్టిన పలు ప్రభుత్వ ఆసుపత్రులు వరంగల్, ఎల్.బి.నగర్, ఆల్వాల్, సనత్ నగర్, న్యూ ఉస్మానియా, హైకోర్టు నూతన భవనం, భవన నిర్మాణ పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రవాణా శాఖకు సంబంధించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించాలని, వాహనాల నమోదు, డ్రైవింగ్ లైసెన్సులు, రహదారి భద్రత చర్యల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, సెర్ప్, మిషన్ భగీరథ శాఖల పనితీరు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, గ్రామ పంచాయతీల పనితీరు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకం అమలు పురోగతి, గ్రామీణ రహదారుల అభివృద్ధి, మహిళ సంఘాల బ్యాంక్ లింకేజ్, తదితర అంశాలపై సి.ఎస్ సమీక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. పథకాల అమలులో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పారదర్శకతను పాటించాలని అన్నారు. గ్రామాల్లో రానున్న వేసవి కాలంలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, వికాస్ రాజ్, ముఖ్యకార్యదర్శులు శైలజా రామయ్యర్, సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్. శ్రీధర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, సెర్ప్ సీఈఓ దివ్య, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ శృతి ఓఝా, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హన్మంతు, దేవాదాయశాఖ డైరెక్టర్ ఎస్. హరీష్, డైరెక్టర్ స్పోర్ట్స్ సోనిబాలా దేవి, డైరెక్టర్ కల్చర్ నరసింహారెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్ లు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## మహా ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఎన్సీపీ నేతలు శరద్ పవార్, ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. సునేత్ర పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో రాష్ట్రంలో ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె గుర్తింపు పొందారు. అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం పగ్గాలను సునేత్ర చేపట్టారు.విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్ ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎంపీ అయిన ఆమె శనివారం ఉదయం ముంబైలోని విధాన్ భవన్కు చేరుకున్నారు. అక్కడ ఎన్సీపీ ఎమ్మెల్యేలతో సునేత్రా పవార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమెను ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజ్యాంగం ప్రకారం శాసన సభ లేదా శాసన మండలికి ఎన్నిక కాని వ్యక్తి కూడా మంత్రి పదవి చేపట్టవచ్చు. అయితే ఆ వ్యక్తి ఆరు నెలల్లోగా శాసనసభ సభలేదా శాసనమండలి సభ్యుడిగా ఎన్నికవ్వాలి. దీనికి ముందు, శనివారం ఉదయం ఎన్సీపీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర పవార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లెజిస్లేటివ్ బిల్డింగ్లో జరిగిన సమావేశంలో సునేత్ర పేరును ఎమ్మెల్యే దిలీప్ వాల్సే పాటిల్ ప్రతిపాదించగా, ఎన్సీపీ మంత్రి ఛగన్ భుజ్బల్ బలపచారు. అనంతరం ఏకగ్రీవంగా పార్టీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర ఎన్నికయ్యారు. సునేత్ర పవార్ డిప్యూటీ సీఎం పదవితో చేపట్టంతో అజిత్ పవార్ చేపట్టిన శాఖలను కూడా ఆమెకు అప్పగించనున్నారని తెలుస్తోంది. అయితే అజిత్ పవార్ చేతిలోని ఆర్థిక శాఖను మాత్రం ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తన వద్దే ఉంచుకోనున్నారని, దీనికి బదులుగా మరో శాఖను ఆమెకు అప్పగిస్తారని తెలుస్తోంది. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సునేత్ర పవార్కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఈ బాధ్యతలు చేపట్టిన తొలి మహిళగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, దివంగత అజిత్దాదా పవార్ కలలను సాకారం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తారనే నమ్మకం తనకుందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## జీహెచ్ఎంసీ బడ్జెట్కు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

కార్పొరేటర్ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కేసీఆర్ హయాంలో జీహెచ్ఎంసీ అప్పుల పాలైందని, అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళన చేశారు. అయితే మేయర్ గద్వాల విజయలక్ష్మి నచ్చచెప్పడంతో ఇరు పార్టీల కార్పొరేటర్లు సర్దుమణిగారు. అనంతరం 2026-27 బడ్జెట్కు కౌన్సిల్ ఆమోద ముద్ర వేసింది. బడ్జెట్ పద్దుల్లో జీహెచ్ఎంసీకి వివిధ మార్గాల్లో వచ్చిన ఆదాయం : రూ.6,441కోట్లుగా చూపారు. ఇందులో జీహెచ్ఎంసీ ఖర్చు : రూ.4,057కోట్లు, రెవెన్యూ మిగులు : రూ.2,384 కోట్లు, జీహెచ్ఎంసీ రెవెన్యూ గ్రాంట్స్ : రూ.400 కోట్లుగా చూపారు. కొత్తగా విలీనమైన మున్సిపాలిటీల కోసం కేటాయింపులు: రూ.2,260 కోట్లుగా చూపారు. విలీనమైన 27 మున్సిపాలిటీల నుంచి వచ్చిన రెవెన్యూ : రూ.1,860 కోట్లుగా ప్రకటించారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ.. 'ఇది మా చివరి సమావేశం. భావోద్వేగంతో కూడుకున్నది. ప్రతి నిర్ణయం వెనుక మీ బాధ్యత కనిపించింది. ఉద్యోగులు, సిబ్బంది సమర్థంగా పని చేశారు. నగర అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిది. అంతా కలిసికట్టుగా పని చేశారు. ప్రజలకు మెరుగైన సేవల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. జాతీయ స్థాయిలో అవార్డులు, రివార్డులు లభించాయి. పదవి ముగిసినా నా బాధ్యత మరువను. నగరం మరింతగా అభివృద్ధి చెందేందుకు నా వంతు కృషి చేస్తాను' అని విజయలక్ష్మి వెల్లడించారు.

# ముగిసిన జనజాతర

(మొదటి పేజీ తరువాయి)

మిగతా గద్దెలపై కొలువై పూజలందుకున్న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులను సైతం ఆయా గొట్ల పూజారులు తమ ప్రాంతంలోని గుళ్లకు తీసుకెళ్లారు. సమ్మక్కను బయటకు తీసుకొచ్చిన సందర్భంలో భక్తులంతా 'సమ్మక్క తల్లికి జై.. అందరినీ సల్లంగ చూడమ్మ'.. అని వేడుకుంటూ భక్తిపారవశ్యంతో ఓలలాడారు. ఆదివాసీ పూజారులు సమ్మక్కను గద్దె నుంచి తీసుకొని చిలకలగుట్టకు చేర్చే వరకు దారిపొడవునా భక్తులు వెంటనడిచారు. పూజారుల బృందానికి చుట్టూ మూడంచెల భద్రతతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్రాంనాథ్ కేకన్ సహా పలువురు ఉన్నతాధికారులు వనప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. మొత్తంగా మేడారం మహా జాతర ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు . నాలుగు రోజుల్లో రెండు కోట్ల మంది పైచిలుకు భక్తులు మేడారం జాతరకు తరలి వచ్చారు. మహా జాతర వేళ భక్తులు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. తల్లుల వనప్రవేశంతో వన జాతర పూర్తయ్యింది. సాయంత్రం సమయంలో గద్దెలను పరిశుభ్రం చేసి, గిరిజన పూజారులు అమ్మవార్లకు సంప్రదాయ పూజలను నిర్వహించారు. అనంతరం రాత్రి 7 గంటల సమయంలో డోలు వాయిద్యాలు, డప్పు చప్పుళ్ల నడుమ దేవతల పనప్రవేశం కార్యక్రమం ఆరంభమయ్యింది.

ప్రతీ రెండేళ్లకోసారి జరిగే ఈ మహాఘట్టం జనవరి 28 నుంచి 31వరకు జరుగగా.. శనివారం సాయంత్రం వరకు భక్తులు మొక్కులు చెల్లించుకోవడానికి తరలివచ్చారు. జంపన్నవాగులో పుణ్య స్నానాలను ఆచరించి వన దేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు. సమ్మక్క సారలమ్మలకు చీర, ఒడిబియ్యం, సారె పోసి దేవతలను మనసారా కొలుచుకున్నారు. సమ్మక్క ప్రధాన పూజారులు కొక్కెర కృష్ణయ్య, సిద్దబోయిన మునీందర్, సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్యలు పూజల అనంతరం పనప్రవేశం చేయిస్తారు. సమ్మక్కతల్లి చిలుకల గుట్టకు వెళ్లనుండగా సారలమ్మ కన్నెపల్లికి చేరుకోనున్నారు. అదేవిధంగా ఏటూరునాగారం మండలం కొండాయికి గోవిందరాజు, మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల కు పగిడిద్ద రాజును తిరిగి చేర్చనున్నారు. ఈ తంతుతో మహాజాతర ముగిసింది. అమ్మవార్ల దర్శనం అనంతరం మళ్లీ వస్తాం తల్లీ అంటూ భక్తులు ఇండ్లకు పయనమయ్యారు. జాతరలో చివరిరోజు మేడారంలోని వసదేవతలను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మహిళా శిశు అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్ అమ్మవార్లకి మొక్కులను సమర్పించారు. అనంతరం దేవాదాయ శాఖ అధికారులు వారికి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. హైకోర్టు జడ్జిలు సృజన, రాణి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుటుంబ సమేతంగా అమ్మవార్లను దర్శించుకున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లి తిరుగు ప్రయాణంలో భక్తులు నానా అవస్థలు పడ్డారు. దర్శనం సాఫీగా జరిగినా, రిటర్న్ జర్నీ ఇబ్బందులు మాత్రం తప్పడం లేదని వాపోయారు. గంటల కొద్దీ బస్సుల కోసం వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

# సుప్రీం మార్గదర్శకాలు ఉల్లంఘించిన పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

నోటీసు అతికించడంపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్ట విరుద్ధంగా నోటీసులు అతికించడం రాజ్యాంగ విరుద్ధమని కేసీఆర్ స్పష్టం చేశారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను.. వారి నివాసం వద్దే విచారించాలని చట్టం చెబుతోందని గుర్తు చేశారు. తాను ప్రస్తుతం ఎర్రవల్లి నివాసంలో ఉంటున్నానని, అక్కడే విచారణ జరపాలని పోలీసులకు స్పష్టంగా తెలిపారు. ఈ సందర్భంగా సతేందర్ కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ కేసు తీర్పును లేఖలో ఉటంకించారు. ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్న చిరునామాకు, సీఆర్పీసీ సెక్షన్ 160 కింద జారీ చేసే నోటీసులకు ఎలాంటి సంబంధం లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం నివసిస్తున్న చిరునామాలోనే విచారణ జరపాలని పార్లమెంట్ చట్టం స్పష్టంగా చెబుతోందని తెలిపారు. హరీష్ రావుకు జారీ చేసిన నోటీసుల విషయంలో పోలీసులు వేర్వేరు ప్రమాణాలు పాటిస్తున్నారని కేసీఆర్ విమర్శించారు. ఈ తరహా చర్యలు కోర్టు ధిక్కరణ కిందకు వస్తాయని హెచ్చరించారు. పోలీసుల తీరు తన వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బాధ్యతాయుతమైన పౌరుడిగా, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తి సహకారం అందిస్తానని కేసీఆర్ వెల్లడించారు. ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నందినగర్ నివాసంలోనే విచారణకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అక్రమ పద్ధతిలో జారీ చేసిన నోటీసులను విస్మరించే హక్కు తనకు ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో తనకు సంబంధించిన నోటీసులన్నీ ఎర్రవల్లి చిరునామాకే పంపాలని పోలీసులకు సూచించారు. అలాగే ఏపీ హైకోర్టులోని వీడీ మూర్తి కేసు తీర్పును కూడా లేఖలో ప్రస్తావించారు. చట్టపరమైన అభ్యంతరాలున్నా తాను విచారణలో సిట్కు సహకరిస్తానని చెప్పారు. సిట్ పోలీసుల వైఖరి కోర్టు ధిక్కారం కిందకే వస్తుందని తెలిపారు. పోలీసుల తీరు నా వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉందని వెల్లడించారు. కేసీఆర్ లేఖలో ఏం రాశారంటే..

'సిట్ అధికారులు వ్యవహరించిన తీరు చట్టాలకి వ్యతిరేకం. సుప్రీంకోర్టు తీర్పులను తుంగలో తొక్కిన సిట్ అధికారుల తీరు. సిట్ అధికారులకి నోటీసు ఇచ్చే అధికారమే లేదు. ఇది నా రాజ్యాంగ హక్కులను కాలరాయడమే. మొన్న రెండుసార్లు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధం, చట్టాలను అతిక్రమించి ఇచ్చారు. మీరు ఇచ్చిన మొదటి నోటీసుకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిజీగా ఉండటంవల్ల వేరే రోజు విచారణకు తేదీ ఇవ్వాలని చెప్పాను. దాంతోపాటు 65 ఏళ్ల పైబడిన వ్యక్తులను వారు నివసించే చోటనే విచారించాలని చెప్పే సెక్షన్ 160 అసఖఅ నిబంధనలను మీ దృష్టికి తెచ్చాను' అని పేర్కొన్నారు. 'తదుపరి నోటీసులన్నీ కూడా ఎర్రవల్లిలోని నా నివాసానికే పంపాలని చెప్పాను. కానీ, ఇది చెప్పిన తర్వాత కూడా గుర్తుతెలియని వ్యక్తులు మీ సంతకంతో ఉన్న లేఖను రాత్రి 9 గంటలకు నందినగర్ నివాసంలోని మా ఇంటి గోడకు అతికించినట్లు తెలుస్తోంది. ఆ లేఖ మీరే పంపినట్లయితే, మీ సూచనల మేరకే అతికించినట్లయితే, ఆ లేఖను తీవ్రంగా ఆక్షేపిస్తున్నాను. ఇది భారత రాజ్యాంగం, చట్టం, గౌరవ సుప్రీంకోర్టుల పట్ల మీకు ఏమాత్రం గౌరవం లేదు అనే విషయాన్ని సూచిస్తుంది. గతంలో సుప్రీంకోర్టు 'సతేంద్ర కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ' అనే కేసులో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వాట్సాప్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా నోటీసులు పంపడం చట్టబద్ధమైన పద్ధతి కాదని, చట్టం నిర్దేశిరచిన రీతిలోనే నోటీసులు ఇవ్వాలని పేర్కొంది. నోటీసులను వ్యక్తిగతంగా అందజేయాలి. కానీ మీరు కావాలనే చట్టాన్ని, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది' అని కేసీఆర్ తన లేఖలో సూచించారు.

'భవిష్యత్తు నోటీసులన్నీ ఎర్రవల్లికే పంపాలని చెప్పినప్పటికీ మీరు దాన్ని విస్మరించారు. కాబట్టి మీరు ఇచ్చిన రెండో నోటీసు చట్టబద్ధంగా అందలేదు, అది చెల్లదు. మీరు ఇచ్చిన నోటీసు నా రాజ్యాంగబద్ధ హక్కులను ఉల్లంఘించడమే. నేను మీ పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ, పొరుగు పోలీస్ స్టేషన్ పరిధిలోగానీ నివసించడం లేదు. కాబట్టి మీకు నోటీసు ఇచ్చే అధికార పరిధి లేదు. ఈ నోటీసుతో నన్ను కట్టడి చేసే అధికారం లేదు. ఎలక్షన్ అఫిడవిట్లో, అసెంబ్లీ రికార్డులో ఉన్న అడ్రస్ ఆధారంగా ఎర్రవల్లిలో విచారించలేమని మీరు చెప్పడం సరికాదు. నోటీసు ఇచ్చే సమయానికి వ్యక్తి ఎక్కడ నివసిస్తున్నారు అన్నదే ముఖ్యం. నేను కొన్ని సంవత్సరాలుగా ఎర్రవల్లిలో నివసిస్తున్నాను అన్నది నిర్వివాద అంశం. అక్కడే నా స్టేట్మెంట్ రికార్డ్ చేయవలసిన బాధ్యత మీపై ఉన్నది' అని పేర్కొన్నారు.

## కెసిఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు..?

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిపై విమర్శలు చేశారు. తెలంగాణ సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి? కేసీఆర్ స్వయంగా తానుంటున్న నివాసం చిరునామాతో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా.. ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గోడకు నోటీసులు అంటించి పైశాచిక ఆనందం పొందడం దారుణం. ఇది అహంకారం కాకపోతే మరేమిటి! 65 ఏళ్లు దాటిన వ్యక్తులను వారుంటున్న నివాసం వద్దే విచారించాలన్న నిబంధనను కూడా పోలీసులు అతిక్రమిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అసలు పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మీద అవగాహన ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. లేదా ముఖ్యమంత్రి చేతిలో కీలుబొమ్మల్లా ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులన్నీ ఛేదిస్తామని.. ప్రతి తప్పుడు పనిని వెలికితీసి తెలంగాణ ప్రజల ముందు పెడతామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్పై సిట్ విచారణ కొనసాగిస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ అధికారులు నోటీసులిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గేటుకు నోటీసులు అంటించి.. పైశాచిక ఆనందం పొందడం దారుణం' అని కేటీఆర్ ధ్వజమెత్తారు.ఇది కేవలం 'పైశాచిక ఆనందం' పొందడమేనని కేటీఆర్ విమర్శించారు. చట్టం, న్యాయంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, అక్రమ కేసులను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. రేవంత్రెడ్డి చేస్తోన్న ప్రతి తప్పుడు పనిని ప్రజల ముందు పెడతామని, సమయం వచ్చినప్పుడు ప్రజలే బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు.

## బడ్జెట్ ఆమోదంలో కాంగ్రెస్ విఫలం

(మొదటి పేజీ తరువాయి)

ఆమోదించడంలో కాంగ్రెస్ విఫలం కావడంతో ప్రభుత్వం మరోసారి షట్ డౌన్ లోకి వెళ్లిపోయింది. 2026 సంవత్సరానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను ఆమోదించడానికి అర్ధరాత్రి వరకూ గడువు ఉన్నా.. ఆ లోపు దాన్ని కాంగ్రెస్ ఆమోదించలేకపోయింది. ఈ నేపథ్యంలో నిర్ణీత గడువును కాంగ్రెస్ దాటవేయడంతో ప్రభుత్వం శనివారం పాక్షికంగా షట్ డౌన్ అయింది. దీంతో పలు సేవలు నిలిచిపోబోతున్నాయి. షట్డౌన్ స్వల్పకాలికంగా ఉండవచ్చని సెనేటర్లు చెబుతున్నారు. మరోవైపు గడువుకు ముందు బడ్జెట్ పై ఎలాంటి ఒప్పందం కుదరకపోవడంతో, తాత్కాలిక లేదా పూర్తి-సంవత్సర నిధుల చర్యను కాంగ్రెస్ ఆమోదించే వరకు కీలకం కాని పలు ప్రభుత్వ కార్యకలాపాల్ని నిలిపేస్తున్నారు. సభ తిరిగి సమావేశం అయ్యాక సెనేట్ మద్దతు ఉన్న ఒప్పందాన్ని ఆమోదించడానికి తగినంత మద్దతును కూడగట్టడానికి చట్టసభ సభ్యులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో ?. అమెరికాలో దాదాపు మూడో వంతు ప్రభుత్వ కార్యకలాపాలు ప్రభావితమయ్యాయి. విద్య, ఆరోగ్యం, గృహ నిర్మాణం, రక్షణను నిర్వహించే అనేక ఏజెన్సీలలో షట్డౌన్ చర్యలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ విభాగాలు రాత్రికి రాత్రే షట్డౌన్ ప్రణాళికలను అమలు చేయడం ప్రారంభించాలని భావించాయి. కానీ ఇది తాత్కాలికమేనన్న అంచనాలతో ఆ ప్రతిపాదన విరమించుకున్నాయి. వచ్చే వారం ప్రారంభంలో కాంగ్రెస్ ఊహించిన విధంగా ప్యాకేజీని ఆమోదిస్తే, కొన్ని రోజుల్లో నిధుల పునరుద్ధరణ ఉంటుందని అంచనా వేస్తున్నారు. షట్డౌన్ కొనసాగితే మాత్రం పదివేల మంది ప్రభుత్వ కార్మికులు జీతం లేని సెలవును ఎదుర్కోవలసి రావచ్చు, లేదా నిధులు అందేవరకు జీతం లేకుండా పని చేయాల్సి రావచ్చు.

# గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు

- స్థానికంగా గెలిచే వారికే పార్టీ అండ
- రెబల్స్ బెడద లేకుండా చూసుకోండి
- కాంగ్రెస్ నేతలకు సూచించిన సిఎం రేవంత్



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్లైన్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్లో సీఎం రేవంత్రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. నామినేషన్ల పక్రియ పూర్తి కావడంతో తదుపరి కార్యాచరణపై పార్లమెంట్ నియోజకవర్గ ఇన్ఛార్జ్లకు, నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికలను ప్రతిష్మాత్మకంగా తీసుకోవాలి. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు. భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే. రెబల్స్ విషయంలో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నియోజకవర్గ ఇన్ఛార్జిలు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలి' అని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్రెడ్డి సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సర్వే నివేదికలను టీపీసీసీ చీఫ్ సీఎంకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ 90 శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని రేవంత్ రెడ్డి టార్గెట్ నిర్దేశించారు. రెబల్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు.తెలంగాణలో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో జీహెచ్ఎంసీకి మినహాయింపునిచ్చారు. మొత్తం 2,996 వార్డులకు పోటీ జరగనుంది. ఈనెల 28 నుంచి ప్రారంభమైన నామినేషన్ల పక్రియ శుక్రవారంతో ముగిసింది. శనివారం నాడు నామినేషన్ల పరిశీలన జరుగనుంది.

## అమెరికాతో ఒప్పందంపై తొందరలేదు

**ఇయూతో ఒప్పందంతో దేశానికి మేలు**

**అమలయ్యే తేదీని త్వరలో ప్రకటిస్తాం**

**వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ వెల్లడి**

న్యూఢిల్లీ,(వార్త వేదిక సూర్య): ఇటీవల భారత్ యూరోపియన్ యూనియన్తో స్వేచ్ఛా వాణిజ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పరిణామం తర్వాత అమెరికాతో కూడా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారత్ కుదుర్చుకుంటుందా? అనే ప్రశ్నకు భారత వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ లేదని జవాబిచ్చారు. ఆయన ఓ జాతీయ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు. రష్యాతో చమురును కొనుగోలు చేస్తున్నందుకు భారత్పై అమెరికా 50 శాతం పన్నుల్ని విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అమెరికా బెదిరింపులకు లొంగి.. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి భారత్ లొంగిపోయిందనే వార్తలొచ్చాయి. అయితే.. అమెరికాతో వాణిజ్య ఒప్పందం ముగింపు దిశగా సాగుతుందని పీయుష్ గోయల్ తాజాగా అన్నారు. ఇయుతో భారత్ కుదుర్చుకున్నది మంచి ఒప్పందం. ఈ ఒప్పందం విషయంలో మేము చాలా చురుగ్గా పాల్గొన్నాము. ఈ ఒప్పందం విషయంలో ఇరుపక్షాలు సంతృప్తి చెందాయి. ఈ ఒప్పందం ఎప్పుడు అమల్లోకి వస్తుందో తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు ఆయన ఈ ఇంటర్వ్యూలో చెప్పారు.అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం చేసుకుంటుందా? అని ప్రశ్నించగా.. అమెరికాతో ఒప్పందం విషయంలో కానీ.. ఆ దేశంతో పరిష్కరించుకోవాల్సిన సమస్యలు కానీ ఏమీ లేవని నేనకుటున్నాను.




# కేసీఆర్‌కి సిట్ పేరిట నోటీసులు ఇచ్చి అత్యంత హేయం

**టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్**



**దేవరకొండ, జనవరి 31(వార్త వేదిక సూర్య):** సిట్‌లో ఉన్నది పోలీసులా రేవంత్ ప్రైవేట్ సైన్యమా కేసీఆర్ ఒక్క బీఆర్ఎస్ కు మాత్రమే నాయకుడు కాదు.. యావత్ తెలంగాణ సమాజానికి నాయకుడు తెలంగాణను అద్భుతంగా అభివృద్ధి పరిచి చేతికిస్తే విధ్వంసం చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి భయంతోనే రేవంత్ కేసీఆర్ కు సిట్ పేరిట నోటీసులు పంపారు. బీఆర్ఎస్ శ్రేణుల దృష్టి మున్సిపల్ ఎన్నికలల్లో ఉండకుండా చేసేందుకే కేసీఆర్ కు సిట్ నోటీసులు. ఇచ్చారు తప్ప అందులో ఏమిలేదు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థులు గణనీయంగా గెల్వబోతున్నారని కాంగ్రెస్ పార్టీ చేసింది ఏం లేదని మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగర పోతుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్ అన్నారు

# కెసిఆర్‌పై సీట్ విచారణకు వ్యతిరేకంగా ధర్నాలు జపం చేయండి

**దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, జనవరి 31(వార్త వేదిక సూర్య):**



01-02-2026(ఆదివారం)నాడు ఉదయం 10గంటలకు దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో,మండల కేంద్రాల్లో తెలంగాణ జాతి పిత, కోట్లాది మంది ప్రజల ఆరాధ్యుడు గౌరవనీయులు కేసీఆర్ గారిపై రాజకీయ కక్షతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న కుతంత్రాలకు నిరసనగా గ్రామాలలో ప్రభుత్వ దిష్టి బొమ్మలు దగ్ధం, మండల కేంద్రాలలో రాస్తారోకోలు, ధర్నాలు,బైక్ ర్యాలీలు నిర్వహించాలి. ఆదివారం జరిగే దిష్టిబొమ్మలు దగ్ధం, మండలకేంద్రాలలో రాస్తారోకోలు, ధర్నాలు, బైక్ ర్యాలీలు విజయవంతం చేయాలి

నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలి. దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చిరు

# కలెక్టర్‌ను కలిసిన ఉప్పలగట్టు వీరభద్రస్వామి దేవస్థాన కమిటీ

**గట్టుప్పల,జనవరి 31(వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ను ఉప్పలగట్టు వీరభద్ర స్వామి దేవస్థానం కమిటీ శనివారం కలిసి అంగరంగ వైభవంగా జరిగే మహా శివరాత్రి ఉప్పలగట్టు వీరభద్ర స్వామి



ఉత్సవాలకు కలెక్టర్‌ను ఆహ్వానించారు. కలిసిన వారిలో జెల్లవెంకటేశం,షణ్ముకి ,పూరణమఠం శివనందం, జెల్ల విష్ణు, మరయ్య, భవనాబుషి, జగన్నాధం, వాసు సూర్యకాంతం, నిత్యనందం తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్ భవన నిర్మాణనికి శంకుస్థాపన

**గట్టుప్పల, జనవరి 31(వార్త వేదిక సూర్య):**

గట్టుప్పల మండల కేంద్రం లో ఉపాధి హామీ నిధులతో మంజూరైన అంగన్వాడి సెంటర్ 2 కు 12 లక్షలు గ్రామ సంఘం భవనంకు 10 లక్షల రూపాయల తో



మంజూరైన భవన నిర్మాణలకు శనివారం భూమి పూజ చేసి సర్పంచ్ నామని జగన్నాధం పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో , ఉప సర్పంచ్ ఖమ్మం లక్ష్మయ్య, ఏఈ పీఆర్ హృదయ రెడ్డి, వార్డ్ సభ్యులు కర్నాటి వెంకటేశం, పున్న ఆనంద్, పెద్దగాని నరేందర్, పగిల్ల పద్మ శంకర్, పున్న శశికల శివప్రసాద్, లడే నీరజ యాదయ్య, చేరుపల్లి వెంకటేష్ నారని శిల్ప జగన్, పున్న రూప కిషోర్,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు





# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ, జనవరి 31(వార్త వేదిక సూర్య):**

దేవరకొండ మండలంలోని కట్టకొమ్ము తండాలో ఎం జి ఎన్ ఆర్ ఈ జీ ఎస్ నిధులు 10. 00 లక్షల రూపాయల వ్యయంతో నూతన నిర్మించనున్న గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులకు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే అన్నారు.

మహిళల సాధికారతకు, వారి స్వయం ఉపాధి మరియు సమూహ బలోపేతానికి ఈ భవనం ఒక మైలురాయిగా నిలుస్తుంది.

ఇందిరమ్మ స్ఫూర్తితో ముందుకు సాగుతున్న మా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు మరింత బలాన్నిచ్చేలా ఇలాంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలను నిరంతరం అమలు చేస్తోంది.

గ్రామీణాభివృద్ధిలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేసే దిశగా ఇది ఒక కీలక అడుగు.

అసాధ్యం అన్నది సాధ్యం చేసి చూపడమే మా ప్రభుత్వ లక్ష్యం. పేద, మధ్యతరగతి మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఎంతటి భారాన్నైనా మోసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

తొలి ఏడాదిలోనే లక్ష్యాన్ని మించి రూ. 26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశాం.

రుణాలతో పాటు శిక్షణ అందించి, మహిళలను చిన్న?మధ్య తరహా పరిశ్రమల వైపు నడిపిస్తూ వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నాం.. క్యాంటీన్లు, ఆర్టీసీ బస్సుల లీజులు, పెట్రోల్ బంకుల



యాజమాన్యం మహిళా సంఘాలకే అప్పగించాం.

ఇందిరా మహిళా డెయిరీలో మహిళలే వాటాదారులు. పాలు నుంచి అనుబంధ ఉత్పత్తుల వరకు అన్ని కార్యకలాపాలు మహిళల చేతులలోనే. మహిళల ఆత్మగౌరవం, ఆర్థిక బలం, సమాన అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్, సర్పంచుల సంఘం ఫోరం మండల అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్,నేనావత్ కవిత లచ్చిరామ్ నాయక్, డిప్యూటీ లక్ష్మి గోవింద్, రవీందర్ నాయక్,నాయకులు శివయ్య, పి ఆర్ ఈ ఈ. రఘుపతి, ఏ ఇ శంకర్, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఇ హుస్సేన్, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఏ పీ ఓ విజయ లక్ష్మి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# ఎన్నికల విధులలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

**నల్లగొండ,జనవరి 31(వార్త వేదిక సూర్య):**


ఎన్నికల విధులలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదీత్య భవన్లో మున్సిపల్ ఎన్నికల ప్రీసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను ఉద్దేశించి ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికలు పార్టీ ఆధారంగా జరుగుతాయని, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పాటించిన విధంగానే అన్ని నియమ, నిబంధనలు ఈ ఎన్నికలలో సైతం వర్తిస్తాయన్నారు. ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఇచ్చే మెటీరియల్ ను పి ఓ లు జాగ్రత్తగా తనిఖీ చేసుకోవాలని,బ్యాలెట్ బాక్స్ ల సీలింగ్ ప్రక్రియను నియమ నిబంధనల ప్రకారం అనుసరించి చేయాలని చెప్పారు. ప్రిసైడింగ్ అధికారుల డైరీని జాగ్రత్తగా రాయాలని ,రెండు కాపీలు సిద్ధం చేసుకోవాలని, బ్యాలెట్ పేపర్ ఎకౌంటు చెక్ చేసుకోవడంతో పాటు,ఓటర్లు బ్యాలెట్ పేపర్ తీసుకున్న తర్వాత తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్ లో ఓటు వేస్తున్నది లేనిది గమనించేందుకు ఒక ఏపీఓ ను నియమించాలని, పోలింగ్ కేంద్రంలోకి 5 గురు ఓటర్లను మించి అనుమతించవద్దని ,అంధులైన ఓటర్లకు సంబంధించి అనుమతించే సహాయకులు తప్పనిసరిగా 18 సంవత్సరాలు నిండిన వారై ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్లో ఓటు వేసేందుకు ఇచ్చే మార్క్ తప్ప ఇతర ఏ వస్తువులు ఉండకూడదని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను సిబ్బంది అందరూ సీరియస్ గా తీసుకోవాలని, ఎవరు తప్పులు చేయవద్దని ,నిర్లక్ష్యంగా ఉండవద్దని, ఒకవేళ ఎవరైనా తప్పు చేస్తే ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు, రాష్ట్ర ఎస్ సి ఈ ఆర్ టి సంచాలకులు జి. రమేష్ మాట్లాడుతూ పిఒ, ఏ పి ఓ లు ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలని, బ్యాలెట్ పేపర్ అకౌంట్ ,పిఓ డైరీ అన్ని ఖచ్చితంగా, జాగ్రత్తగా తప్పులు లేకుండా పూరించాలని ,అలాగే వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రానికి సంబంధించిన బ్యాలెట్ పేపరే వచ్చింది లేనిది ఒకటికి రెండుసార్లు చూసుకోవాలని, ఎన్నికల సామాగ్రిని సైతం తనిఖీ చేసుకోవాలని, ఎన్నికల విధుల్లో తేడా వస్తే పివోలు బాధ్యత వహించాల్సి ఉంటుందని, ఇచ్చిన అన్ని ఫారమ్స్ పూర్తిగా నింపాలని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ పి ఓలకు ,ఏపీ ఓ లకు సూచనలు చేశారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ పిడి రాజకుమార్, డిఈఓ బిక్షపతి, మాస్టర్ ట్రైనర్లు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్

**నల్లగొండ,జనవరి 31(వార్త వేదిక సూర్య):**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ లో ఉన్న సవరణలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే అంశంపై సమీక్ష నిర్వహించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో భాగంగా బిఎల్ ఓ లు తప్పనిసరిగా ఇంటింటి సర్వే నిర్వహించాలని ,వారి పరిధిలో ఉన్న అన్ని ఇళ్లను సందర్శించి సమగ్ర ఓటరు సమాచారాన్ని పొందుపరచాలన్నారు. ఈ విషయంపై ఆర్డిఓలు బిఎల్ఓ లతో ప్రత్యేకించి సమీక్షించాలని చెప్పారు. బి ఎల్ ఓ ల కు ఎక్కడైనా సహకారం అవసరమైతే సహాయం అందించాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 7 ఏ పరిష్కారం పై తాసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని ,ఈ విషయంపై వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర ఓటర్ల






జాబితా సవరణ పై సమీక్షిస్తూ బి ఎల్ ఓ లు తప్పనిసరిగా ఖచ్చితంగా ఇల్లిల్లు తిరగాలని, బిఎల్ఓ సహకారం అవసరమైతే జిల్లా కలెక్టర్లు సహాయకుల ను నియమించాలని, ఓటర్ మ్యాపింగ్ లో తప్పు జరగకుండా చూసుకోవాలని, బూత్ ఏజెంట్ల నియామకం విషయమై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని, పెండింగులో ఉన్న 6,7,7 లను పరిష్కరించి వాటి సంఖ్య తగ్గించాలని, ఒకే పోలికలు ఉన్న వివరాల తొలగింపు పై దృష్టి సారించాలని, వచ్చే నెల నాటికి ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ను పురోగతిలోకి తీసుకురావాలని కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్,నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణమూర్తి,విజయ్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# పసునూరులో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ

**- రూ. 10 లక్షల ప్రభుత్వ నిధులతో పనులు ప్రారంభం**

**- మహిళలకు మెరుగైన వసతులు కల్పిస్తాం**

**సర్పంచ్ కాశిమల్ల గోవర్ధన్**

**నాంపల్లి, జనవరి 31(వార్త వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా నాంపల్లి మండల పరిధిలోని పసునూరు గ్రామ మహిళా సమాఖ్య (వూ) చిరకాల వాంఛ నెరవేరబోతోంది. మహిళా సమాఖ్య నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 10 లక్షల నిధులను మంజూరు చేయడంతో, శనివారం గ్రామ నూతన సర్పంచ్ కాశిమల్ల గోవర్ధన్ భూమి పూజా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

**మహిళా ప్రగతికి బాటలు:**

ఈ సందర్భంగా సర్పంచ్ కాశిమల్ల గోవర్ధన్ మాట్లాడుతూ, గ్రామానికి మహిళా సమాఖ్య భవనం మంజూరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మహిళా సంఘాలు తమ సమావేశాలు నిర్వహించుకోవడానికి, శిక్షణలు పొందడానికి ఈ భవనం ఒక వేదికగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. తాను సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన అతి తక్కువ కాలంలోనే ఇటువంటి అభివృద్ధి పనులు ప్రారంభించడం శుభసూచకమని



అన్నారు. నాణ్యతతో కూడిన నిర్మాణాన్ని శీఘ్రగతిన పూర్తి చేసి, భవనాన్ని మహిళలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు.

**హాజరైన ప్రముఖులు:**

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకులు వీరమల్ల సందీప్, మహిళా సంఘం అధ్యక్షురాలు వీరమల్ల శైలజ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘ సభ్యులు మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# కేతేపల్లిలో ఘోరం

### వివాహేతర సంబంధం కోసం వివాహిత సజీవ దహనం

### - వివాహేతర సంబంధానికి అడ్డు వస్తుందని మహిళ ఘాతకం





**నాంపల్లి, జనవరి 31(వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలోని కేతపల్లి గ్రామంలో శనివారం అత్యంత కిరాతకమైన ఘటన చోటుచేసుకుంది. తన వివాహేతర సంబంధానికి అడ్డు వస్తుందన్న కక్షతో ఒక మహిళ, మరో మహిళపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టింది. ఈ ఘటనలో బాధితురాలు ప్రాణాలు కోల్పోగా, ఆమె ఆరు నెలల కుమారుడు తీవ్ర గాయాలతో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు.

**పథకం ప్రకారమే దారుణం**

స్థానికులు మరియు పోలీసుల కథనం ప్రకారం.. కేతపల్లి గ్రామానికి చెందిన కుందేలు నాగేష్, మమత దంపతులు. అయితే, నాగేష్‌కు అదే గ్రామానికి చెందిన సుజాత అనే మహిళతో పెళ్లికి ముందు నుంచే వివాహేతర సంబంధం ఉంది. ఈ విషయం మమతకు తెలియడంతో గత కొంతకాలంగా వారి మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. తమ సంబంధానికి మమత అడ్డుగా ఉందని భావించిన సుజాత, ఆమెను ఎలాగైనా వదిలించుకోవాలని పథకం వేసింది.

**మంటల్లో తల్లి, చిన్నారి:**

శనివారం మధ్యాహ్నం మమత తన ఆరు నెలల బాబుతో కలిసి ఇంట్లో ఉన్న సమయంలో, సుజాత పెట్రోల్ డబ్బాతో అక్కడికి చేరుకుంది. మమతపై పెట్రోల్ పోసి నిప్పు అంటించింది. మంటలు ఒంటికి అంటుకోవడంతో బాధితురాలు హాహాకారాలు చేస్తూ వీధిలోకి పరిగెత్తుకు వచ్చింది. స్థానికులు వెంటనే స్పందించి మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ, అప్పటికే మమత పూర్తిగా కాలిపోయి అక్కడికక్కడే మృతి చెందింది.

తల్లి ఒడిలో ఉన్న ఆరు నెలల పసికందు కూడా ఈ మంటల్లో 80 శాతం మేర కాలిపోయాడు. గమనించిన స్థానికులు చిన్నారిని వెంటనే నాంపల్లిలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాబు పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

**పోలీసులకు లొంగిపోయిన నిందితురాలు**

ఈ ఘాతుకానికి పాల్పడిన అనంతరం నిందితురాలు సుజాత నేరుగా నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయినట్లు సమాచారం. ఘటన స్థలాన్ని నాంపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దూది రాజు, ఎస్ఐ లింగారెడ్డి సందర్శించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఒక చిన్న వివాహేతర సంబంధం పచ్చని సంసారంలో నిప్పు పోయడమే కాకుండా, ఒక పసికందును అనాథను చేయడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.






# సాందీప్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

**నల్లగొండ,జనవరి 31(వార్త వేదిక సూర్య):** నల్లగొండ పట్టణంలో డి వి కే రోడ్ లో ఉన్న సాందీప్ హైస్కూల్లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి ఒకరోజు పాఠాలు బోధించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా అన్ని సబ్జెక్టులు బోధించారు. ఈ స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్గా కే.వరుణ్ ,జాయింట్ కలెక్టర్ గా ఆఫ్రిన్ ,డిఇఓగా అబ్జర్, ఎంఈఓ గా తరుణప్రియ, పరిశీలనాధికారి గా ఆఫ్రోజ్, పాఠశాల చైర్మెన్ గా ఎం లోకేష్, హెడ్మాస్టర్ గా హర్షిత, హై స్కూల్ ప్రిన్సిపల్ గా ఆర్ దీక్షిత ప్రైమరీ ప్రిన్సిపల్ గా సి.హెచ్. శ్రీజ లు ఒకరోజు అధికారులుగా ఉండి తమ విధులు చక్కగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సందీప్ పాఠశాల కరస్పాండెంట్ గానూతుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల కంటే చాలా గొప్పదని, దేశానికి ఎంతో గొప్ప మేధావులు అందించే ఈ వృత్తిని ఎంచుకోవడం చాలా అదృష్టంగా భావించాలని, ప్రతి ఒక్కరూ జీవితంలో ఇటువంటి ఉన్నత పదవులలో స్థిరపడాలని అభిలాషించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను, సహకరించిన వారి తల్లిదండ్రులను ఈ సందర్భంగా అభినందించారు.

# పార్టీల వారీగా జాబితా ఆలస్యం

### అభ్యర్థులలో టెన్షన్ - ఓటర్లలో ఆందోళన






**మోత్కూరు, జనవరి 31(వార్త వేదిక సూర్య):** మోత్కూరులో నామినేషన్ల పర్వం ముగిసినా, రాజకీయ వేడి మరింతగా పెరుగుతుంది. ప్రధాన పార్టీలు తమ అభ్యర్థుల జాబితాలను విడుదల చేయకపోవడంతో ఇప్పటికే అభ్యర్థుల్లో గందరగోళ పరిస్థితి ఏర్పడింది..కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇరు పార్టీల్లోనూ టిక్కెట్ ఆశావాహులు పెద్ద సంఖ్యలో ఉండటం సహజమే అయినప్పటికీ, ఈసారి జాబితా ప్రకటనకు అడ్డుపడుతున్న మరో కారణం, రాజకీయ వర్గాలల్లో పెద్దగా వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన తర్వాతనే బిఆర్ఎస్ పార్టీ విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది..ఓ పార్టీలో పెద్ద నాయకుల మధ్య సఖ్యత కుదరకపోవడం.పార్టీ లోపలి విభేదాలు, వర్గపోరాటాలు తీవ్రస్థాయికి చేరుకోవడంతో ఎవరి పేరు పెట్టినా మరో వర్గం అభ్యంతరం చెప్పే పరిస్థితి నెలకొన్నట్లు సమాచారం. ఈ అంతర్గత విభేదాల కారణంగానే అభ్యర్థుల జాబితా లేట్ అవుతుందని ఆ పార్టీ అంతర్గత వర్గాలే చెబుతున్నాయి. ఈ పరిస్థితి అభ్యర్థుల దగ్గర అపోహలను మరింత పెంచుతోంది. తమకు ఖాయం అని కొందరు చెబుతుండగా, చివరి నిమిషంలో వేరొకరిని పేరు తెరపైకి వస్తుందేమోనన్న అనుమానం మరికొందరిని వెంటాడుతోంది. ఫలితంగా ప్రచారంలో ముందడుగు వేయాలా, వేయకూడదా అన్న సందిగ్ధంలో అభ్యర్థులంతా చిక్కుకుపోతున్నారు. జాబితా విడుదల కానీ కారణంగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. భారీగా నామినేషన్లు నమోదు కావడంతో అసలు పోటీదారులు నిర్ణయించడంలో పార్టీ పెద్దలపై ఒత్తిడి మరింత పెరిగింది. ముందే గ్రౌండ్‌వర్క్ పూర్తి చేసుకున్న కొందరు అభ్యర్థులు మాత్రమే ప్రస్తుతం తాము ఆధిక్యంలో ఉన్నామనే భావనతో ప్రచారంలో కదులుతున్నారు. అయినా వీరిని కూడా జాబితాలో పేరు ఉంటుందా అని అనుమానాలు వెంటాడుతూనే ఉన్నాయి. మిగతావాళ్ళు మాత్రం జాబితా కోసం ఎదురుచూస్తూ....ఒక వైపు ప్రచారం చేస్తూనే మరో వైపు టిక్కెట్ వస్తుందా....రాదో ఒకింత భయపడుతున్నారు. ఖర్చులతో కూడుకున్న ఎన్నికల ప్రచారం టిక్కెట్ రాకపోతే ఖర్చులు వృధా అవుతుందని అభ్యర్థులతో భయం వెంటాడుతోంది. ఒక్కో వార్డులో 10 మంది ఆశావాహులు ఇంటింటికి తిరుగుతుండడంతో ఓటర్ల దగ్గర కూడా గందరగోళం నెలకొంది. ఈ టిక్కెట్ల పంచాయతీ తెగాలంటే ఫిబ్రవరి 3 వరకు వేచి చూడాల్సిందే.

### ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సంస్థ స్థాయి సాంకేతిక ఉత్సవం

# సృజన టెక్ ఫెస్ట్ - 2026

**నల్లగొండ,జనవరి 31(వార్త వేదిక సూర్య):** విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలు, సాంకేతిక నైపుణ్యాలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో నల్గొండ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సంస్థ స్థాయి సాంకేతిక ఉత్సవం "సృజన టెక్ ఫెస్ట్ – 2026 " ను




విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు, ముఖ్యంగా మొదటి సంవత్సరం ఎలక్ట్రికల్ విభాగం విద్యార్థులు చూపిన విశేష ప్రతిభకు ప్రత్యేక ప్రశంసలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు, శాఖాధిపతులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి స్కూల్‌పై వచ్చిన ఆరోపణలు ఖండించిన ఎంఈఓ కస్నానాయక్

**మహేశ్వరం కృష్ణవేణి స్కూల్‌ను తనిఖీ చేసిన ఎంఈఓ కస్నా నాయక్**

**కృష్ణవేణి స్కూల్ ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను తయారు చేయాలి**

**విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తూ విద్యార్థి తల్లిదండ్రులును గౌరవించాలి**

**ఇటీవల ఓ పత్రికలో వచ్చిన వార్తను స్పందిస్తూ ఎంఈఓ పాఠశాలను తనిఖీ చేశారు**






**మహేశ్వరం, జనవరి 31 (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండల కేంద్రంలోని కృష్ణవేణి స్కూల్ ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను తయారు చేయాలని మహేశ్వరం ఎంఈఓ కస్నా నాయక్, తెలిపారు తెలిపారు .మహేశ్వరం లో కృష్ణవేణి హై స్కూల్ లో గత రెండు రోజుల క్రితం జరిగిన స్కూల్ డైరెక్టర్ రమేష్, పై విద్యార్థి పేరెంటి మహేందర్, స్కూల్ పద్ధతులు బాగాలేవు స్కూల్ పద్ధతులు మార్చుకోవాలి అనియజమాన్యం పై విషయాన్ని రెండు రోజుల కింద ఒక వార్త కథనానికి వచ్చింది ఈ విషయాన్ని వెంటనే ఎంఈఓ కస్నా నాయక్, కృష్ణవేణి స్కూల్ కు వెళ్లి విజిట్ చేశారు. స్కూల్ డైరెక్టర్ అలాగే యజమాన్యాన్ని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్కూల్ డైరెక్టర్ రమేష్, మాట్లాడుతూ స్కూల్ కు పిల్లలు ఎందుకు రావడంలేదని అని ఫోన్ చేసి అడిగాను అలాగే మా స్కూల్ నుంచి తీసి వేరే స్కూల్ కి పంపించావు అని అడిగాను విషయంపై విద్యార్థి తండ్రి మహేందర్,మీ స్కూల్లో లేటుగా వస్తే బింగీలు తిపిస్తున్నార. లేదా ఫైన్ వేస్తున్నారని అందుకోసమే మీ స్కూల్ నచ్చక వేరే స్కూల్ పంపిస్తున్నాను అని సమాధానం చెప్పారు. స్కూల్ ఫీజు విషయంలో మా ఇద్దరి మధ్య గొడవ అయిందని ఎంఈఓకు తెలియజేశారు. విషయంపై విద్యార్థి తండ్రి మహేందర్, ను స్కూల్ డైరెక్టర్ రమేష్,ను ఎం ఈ ఓ ఆఫీస్ పిలిపించి మహేందర్, అనే పేరెంట్ గతంలో మీ స్కూల్లో ఉపాధ్యాయుడుగా చేశాడు కదా మీ మధ్య ఇలాంటి గొడవలు ఉండొద్దు అని తెలిపారు. జరిగిన గొడవలు మనసులో పెట్టుకోకుండా కలిసిమెలిసి ఉండాలని విషయం పై ఇద్దరికీ సర్ది చెప్పి విద్యార్థి తండ్రి మహేందర్, కి న్యాయం జరిగేలా చేశారు. కృష్ణవేణి స్కూల్లో సరైన పద్ధతులు పాటించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్కూల్ విషయంలో ఎలాంటి కంప్లైంట్ రాకుండా చూసుకోవాలని ఎంఈఓ స్కూల్ డైరెక్టర్ రమేష్‌కు తెలియజేశారు. అదేవిధంగా కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులను తయారు చేయాలని ఆ విధంగా ఉత్తమ విద్యను అందించాలని ఎంఈఓ తెలిపారు.

### జిపిఓపై దాడి చేసిన వారిని

# వెంటనే శిక్షించాలి

### - జిపిఓల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ

**రామన్నపేట, జనవరి 31(వార్త వేదిక సూర్య):** గ్రామ పాలన అధికారిపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు రొయ్యల నరసింహ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రామన్నపేట తాసిల్దార్ లాల్ బహుదూర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం



గ్రామ పాలన ఆఫీసర్ షేక్ అబ్బాస్‌పై ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారు విధి నిర్వహణలో భాగంగా ప్రభుత్వ భూమిని కాపాడడంకై తాసిల్దార్ ఆదేశాలనుసారం, ఫీల్డ్ మీదికి వెళ్లిన గ్రామ పాలన అధికారి సిబ్బందిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిపిఓల సంఘం నాయకులు కొమ్ము నరసింహ, శ్రీనివాస్, యాదయ్య, బిక్షపతి, లక్ష్మీదేవి, అనిత, జగదీశ్వరి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో అసలైన బీసీలకే బీసీ రిజర్వేషన్లు చెందాలి

**మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు మరోసారి అన్యాయం**

**30 శాతం లోపలే రిజర్వేషన్లతో బీసీలకు నష్టం:56 శాతం రిజర్వేషన్ కల్పించాలి**

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి**



**యాదాద్రి భువనగిరి, జనవరి 31(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఆరు మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లను ఉద్దేశించి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి ఒక ప్రకటనలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న భువనగిరి, భూదాన్ పోచంపల్లి, యాదగిరిగుట్ట, ఆలేరు, మోత్కూర్ మున్సిపాలిటీ లలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో అసలైన బీసీలకే తీవ్ర అన్యాయం జరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు తగిన న్యాయం చేయలేదని విమర్శించారు.ఇప్పుడు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా కేవలం 30 శాతం లోపలే రిజర్వేషన్లు కల్పించడం ద్వారా బీసీలను రాజకీయంగా మరింత వెనక్కి నెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇతర కులమతాలకు చెందిన వారితో ప్రేమ వివాహాలు చేసుకున్న వారు కూడా బీసీ మహిళా రిజర్వేషన్లను రాజకీయ ఆయుధంగా వాడుకుంటూ,తరతరాలుగా బీసీ కులవృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నిజమైన బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా చేస్తున్నారని అన్నారు.బీసీల రాజకీయ,సామాజిక అభివృద్ధి సాధ్యమవ్వాలంటే ప్రభుత్వం వెంటనే56 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ప్రభుత్వాలు,రాజకీయ పార్టీలు మరోసారి గంభీరంగా ఆలోచించాలని కోరారు. బీసీలకు న్యాయం జరగకపోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.



# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**వలిగొండ, జనవరి 31(వార్త వేదిక సూర్య):** చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బుంగ పట్ల నరసింహ పెద్ద కుమారుడు శ్రీనివాస్ జనవరి 30న, శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి వ్యవసాయ పనులకు వెళ్ళాడు. పనులు పూర్తిచేసుకుని గొర్రెలు కట్టి వేయడానికి పొలం దగ్గర ఉంటానని తండ్రికి తెలియజేశాడు. రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో చిన్న కుమారుడు ఫోన్ ద్వారా సంప్రదించిన స్పందన లేదు. తండ్రి చిన్న కుమారులతో కలిసి వ్యవసాయ పొలానికి వెళ్లి చూడగా శ్రీనివాస్ నోటి నుండి నురుగు వస్తూ అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. వెంటనే ప్రైవేట్ అంబులెన్స్ లో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మరణించారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని వలిగొండ ఎస్సై వి యుగేందర్ గౌడ్ తెలిపారు.


## గ్రామ పరిపాలన అధికారిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- జిపిఓ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరన్న**



**మోత్కూరు జనవరి 31 (వార్తా వేదిక సూర్య)** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రానికి చెందిన గ్రామ పరిపాల అధికారి షేక్ అబ్బాస్ పై ఆ కారణంగా దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని జిపిఓ ప్రధాన కార్యదర్శి దాసరి వీరన్న ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ గూడూరులో ఉన్నట్టువంటి ప్రభుత్వ భూమిని కొంతమంది వ్యక్తులు కబ్జా చేశారని సమాచారం తెలియగానే . ఉన్నతాధికారుల ఆదేశాలకు మేరకు విధి నిర్వహణలో భాగంగా ఆ భూమిని కాపాడానికి అక్కడికి వెళ్లిన అబ్బాస్,రెవిన్యూ సిబ్బందిపై కబ్జా చేసిన వ్యక్తులు దాడి చేశారని పేర్కొన్నారు. జిపిఓ,రెవిన్యూ సిబ్బందిపై దాడి చేసిన ఎంతటి వ్యక్తులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు.

## పెద్దమ్మ తల్లికి బంగారంతో అలంకరణ



**మోత్కూరు,జనవరి31(వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఉన్నటు వంటి పెద్దమ్మతల్లికి బంగారం( బెల్లం తో) ఆలయ అర్చకులు లక్ష్మణ్ మూర్తి అలంకరించారు. ప్రతి పండుగలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద పండుగ జరుగుతున్న సమ్మక్కబి సారక్క దేవత అవతారంగా బంగారం(బెల్లం)తో రూపొం దించినట్లు లక్ష్మణ్ మూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## గౌడ హక్కుల సాధన కృషి చేయాలి

**మోత్కూరు: జనవరి 31 (వార్త వేదిక సూర్య):**
గౌడ హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని గౌడ అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు యమగాని బుగ్గయ్య పిలుపునిచ్చారు. శనివారం నాడు స్థానిక శ్రీకాంతాచారి చౌరస్తా వద్ద గౌడ అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన 2026 క్యాలెండర్ ను ఆయన స్థానిక గౌడ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు .



ఈ సందర్భంగా బుగ్గయ్య మాట్లాడుతూ గీత కార్మికులు ,విద్య, వైద్య తో రాజకీయంగా వెనుకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన గీత కార్మికులలో ఉన్న విద్యార్థి, యువత, మేధావులు రాజకీయాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, స్థానిక గీత కార్మికులు బత్తిని శ్రీనివాస్, అంబటి సోమయ్య ,లోడే యాదయ్య, సూదగాని ముత్యాలు, బుర్ర నర్సయ్య , గనగాని చంద్రయ్య, బుంగ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో “ప్రెషర్” డే వేడుకలు

**మోత్కూరు; జనవరి 31 (వార్తావేదిక సూర్య)** మోత్కూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినీలకు శనివారం నాడు 9వ తరగతి విద్యార్థినీలు వీడ్కోలు పలికారు. ఇంటర్ మొదటి






సంవత్సరం విద్యార్థినీలకు ద్వితీయ సంవత్సరం విద్యార్థినీలు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాదికారి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కె.జి.బి.వి.ప్రత్యేక అధికారిని సిహెచ్ యాదమ్మ , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ నిధులను వెంటనే విడుదల చేయాలి

**తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్**

**మోత్కూరు: జనవరి 31(వార్త వేదిక సూర్య ):**
చేనేత కార్మికుల పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం 49.27 కోట్లకు 33 కోట్ల రూపాయలు విడుదల చేసిందని మిగతా 16 కోట్ల 27లక్షలు రూపాయలను విడుదల చేయడంలో అలత్వతం ప్రదర్శిస్తుందని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ విమర్శించారు. శనివారం నాడు మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శాంతి కుమార్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలలో లబ్ది కోసం మున్సిపాలిటీలో ఉండే చేనేత కార్మికులకు ఋణ అమలు చేయడం దారుణమన్నారు.

ఎన్నికల ముందు. చేనేత కార్మికులకు రావాల్సిన 49 కోట్ల రూపాయలకు నెరవేర్చడానికి ముఖ్యమంత్రి కి ఏడాదిన్నర సమయం పట్టిందని, అది కూడా ఎన్నికల తాయిలాగానే విడుదల చేయడం నిసిగ్గుగా ఉందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికులందరికీ ఋణ మాఫీ చేయకుండా కేవలం ఒక్క మున్సిపాలిటీలలో ఉండే చేనేత కార్మికులకు ఋణ మాఫీ చేసి, గ్రామీణ ప్రాంతాలలో నివసించే చేనేత కార్మికులకు ఋణ మాఫీ చేయక పోవడం మున్సిపాలిటీలో ఓట్లను కోనుగోలు చేయడమేనని స్పష్టంగా అర్ధం అవుతుందన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న చేనేత



కార్మికులకు అదుకునేందుకు

పెండింగ్ లో 16 కోట్లు నిధులను తక్షణమే విడుదల చేయాలని శాంతి కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూరపాటి రాములు, స్థానిక నాయకులు పసునూరి యాదయ్య, చేనేత నాయకులు వంగరి బుగ్గ రాములు, వేముల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలను నిర్వహించే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**మాటూరి బాలరాజు గౌడ్**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**

**మోత్కూరు : జనవరి 31 (వార్తా వేదిక సూర్య):**
ప్రతి నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్ పిలుపునిచ్చారు.

శనివారం నాడు సి. పి.ఎం. ప్రాంతీయ స్థాయి సమావేశం వేముల బిక్షం అధ్యక్షతన జరిగింది.. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదల కడుపుకోట్టి కార్పొరేట్ సంస్థలకు సంపద దోచిపెడుతుందన్నారు. దేశంలో కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను రద్దు చేసిందని, రైతులకు కనీస మద్దతు ధర చెల్లించటంలో, గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి చట్టాన్ని కూడ రద్దుచేసి, మోడీ ప్రభుత్వం పేదల కడుపు కొట్టిందనన్నారు..రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బారాస బలపర్చిన సిపిఎం అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ




కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు అడ్డగూడూరు మండల కార్యదర్శి బుర్రు అనిల్ కూమార్,, ఎండి ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

## చీమలకొండూరులో పౌర హక్కుల దినోత్సవం

**డిప్యూటీ తహసీల్దార్ కళ్యాణ్**

**డివిఎంసి మెంబర్ బర్రె సుదర్శన్**

**భువనగిరి, జనవరి 31(వార్త వేదిక సూర్య):** రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని భువనగిరి మండల డిప్యూటీ తహసీల్దార్ కళ్యాణ్ అన్నారు. శనివారం భువనగిరి మండలంలోని చీమలకొండూరు గ్రామ సర్పంచ్ పల్లెర్ల అంజయ్య అధ్యక్షతన జరిగిన పౌర హక్కుల దినోత్సవం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు కల్పించిన హక్కులను కాపాడుకొని, వాటికి భంగం కలిగితే అధికారుల, కోర్టుల ద్వారా రక్షించుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ పల్లెర్ల అంజయ్య మాట్లాడుతూ గ్రామంలో అదనంగా 20 ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని, స్మశాన వాటికలో సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. అలాగే ఎస్సీ కాలనీలో మురికి కాలువ నిర్మాణానికి, మంచినీటి సరఫరాకు నిధులు మంజూరు చేయాలని కోరారు. సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో బడి ఈడు పిల్లలను బడికి పంపించాలని, బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, బాల కార్మికులు లేకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి, భువనగిరి రూరల్ ఏఎస్సై అశోక్ లు ఆరోగ్య సమస్యలు, గ్రామంలో అంటరానితనం, మూడ నమ్మకాల గురించి మాట్లాడారు.



సమావేశంలో గ్రామస్తులు పల్లెర్ల బాలస్వామి, నారికడప నర్సింగరావు, గ్రామ పరిపాలన అధికారి బోట్ల రమేష్, వసతి గృహాల సంక్షేమ అధికారి నాగసైదులు, ఎం ఎల్ హెచ్ పి దివ్య , ఆశావర్కర్, గ్రామస్తులు శ్రీనివాస్, ఉదయ్, సాయమ్మ, పోచమ్మ, సంతోష్, కిషన్, పద్మ తదితరులు పాల్గొన్నారు.





## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి ఆహ్వానం

**శివయ్య సన్నిధిలో జాగరణ చేద్దాం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**

**మహేశ్వరం శివగంగా ఆలయ ఏర్పాట్లకు సర్కార్ సహకారం**

**పుణ్యక్షేత్రంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి కేఎల్ఆర్**

**ఆలయం కమిటీ ఛైర్మన్ అల్లే కుమార్**

**మహేశ్వరం, జనవరి 31(వార్త వేదిక సూర్య):**
మహిమాన్విత ఆలయం, భక్తుల కోర్కెలకు కొంగు బంగారంగా నిలిచే మహేశ్వరం శ్రీ రాజరాజేశ్వరి, శివగంగా ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి, ఛైర్మన్ అల్లే కుమార్ ఆధ్వర్యంలో కేఎల్ఆర్ ను తుక్కుగూడ కార్యాలయంలో కలిసి ముఖ్య అతిథిగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి, మాట్లాడుతూ ప్రసిద్ధి గాంచిన శ్రీ శివగంగా రాజరాజేశ్వరి ఆలయానికి మహాశివరాత్రి, బ్రహ్మోత్సవాలకు వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని కోరారు.శివపార్వతుల కల్యాణ మహోత్సవానికి మంత్రులు, ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు,ని తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని కేఎల్ఆర్ , చెప్పారు.

ఈ కార్యక్రమంలో వేదపండితులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,ని ఆశీర్వదించారు. మహేశ్వరం పట్టణ నాయకులు, మండల సర్పంచులు పాల్గొన్నారు.

## మరో గ్రంధాలయ ఉద్యమం జరపాల్సిన ఆవశ్యకత నేటి సమాజానికి అవసరం...

**రామన్నపేట,జనవరి 31(వార్త వేదిక సూర్య):**
రిటైర్డ్ ఆంగ్ల ఉపాధ్యాయులు కస్తూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆదివారం నుండి “హైదరాబాద్ “ లో మొదలు కొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి వరకు నిర్వహిస్తున్న ” మరో గ్రంధాలయ బస్సు యాత్ర “ పోస్టర్‌ను శ్రీ హిందూ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పనకంటి భాస్కర్ రావు ఆవిష్కరించారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజం లో సెల్ ఫోన్, ఇంటర్నెట్ వల్ల మానవీయ విలువలు తగ్గి పోతు న్నాయని, పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించే పుస్తక పఠనం తగ్గిపోయింది అని అన్నారు. మానవాళి లో ఆలోచన రేకేత్తించేది అక్షరం అయితే, ప్రపంచ గతిని మార్చేది పుస్తకం మాత్రమే అన్నారు. నేడు



సమాజానికి మరిన్ని గ్రంధాలయాలను స్థాపించాల్సిన అవసరం ఉందని, నేటి నుండి ప్రారంభం అయ్యే “ మరో గ్రంధాలయ బస్సు యాత్ర “ ను టీచర్స్,కవులు, రచయితలు, మేధావులు, తల్లిదండ్రులు, జర్నలిస్టులు దిగ్విజయం చేయాల్సిన అవసరం వుందన్నారు. ఆదివారం పద్మశ్రీ కూరెళ్ల విఠలా చార్య గ్రంధాలయం ఎల్లంకి కి వస్తున్న బస్సు యాత్ర ను అందరూ ఆహ్వానం పలకాలని కోరారు.

.ఈ కార్యక్రమం లోసాహితీ మిత్ర మండలి ప్రధాన కార్యదర్శి బాసరాజు యాదగిరి, వేముల సైదులు, లెక్చరర్స్ ఆ శ్రీదేవి, ఓ లింగస్వామి, వెన్నెల, కళ్యాణి, సునీల్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## వాహనాలను ముమ్మరంగా తనిఖీలు

**మోత్కూరు; జనవరి 31 (వార్త వేదిక సూర్య):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని పోలీసులు ముమ్మరంగా తనిఖీలు కొనసాగుతున్నాయి. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల భద్రతా చర్యలలో భాగంగా శనివారం ఇంద్రానగర్ కాలనీ వద్ద మోత్కూరు పోలీసులు ప్రత్యేక చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ రహదారి గుండా వెళ్తున్న అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అక్రమంగా నగదు, మద్యం రవాణా కాకుండా ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ.లు ఎం. వెంకన్న, జి. శ్రీనివాస్‌లతో పాటు రెవెన్యూ డి.టి వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## క్రీడలలో విద్యార్థులు రాణించాలి

**మోత్కూరు జనవరి; 31 (వార్తా వేదిక సూర్య):** విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలని మండల విద్యాశాఖాధికారి టి. సత్యనారాయణ, సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం నాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో .సీఎం కప్ 2026 క్రీడొత్సవాలలో భాగంగా మండల స్థాయి కబడ్డీ వాలీబాల్,,ఖోఖో



క్రీడోత్సవాలను నిర్వహించారు. ఈ పోటీలకు మోత్కూరు మండలంలోని వివిధ పాఠశాలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు ఉపాధ్యాయులు ధర్మారపు వెంకటయ్య తౌర్ర ఉప్పలయ్య వ్యాయామ ఉపాధ్యాయులు చిరుమర్తి యాదయ్య , కొరిటికంటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## 107 నామినేషన్లు చెల్లుబాటు

**- మున్సిపల్ కమిషనర్**

**మోత్కూరు: జనవరి 31 (వార్తా వేదిక సూర్య):**
పురపాలక సంఘం పరిధిలో రెండవ సాధారణ ఎన్నికల్లో ఈ నెల 28నుంచి 30 వరకు స్వీకరించిన నామినేషన్లలను శనివారం నాడు మున్సిపల్ అధికారులు పరిశీలన చేశారు. ఈ నామినేషన్ల ప్రక్రియలో భాగంగా దాఖలైన 107 నామినేషన్లు అన్ని సక్రమంగానే ఉన్నాయని మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్ .ఒక ప్రకటనలో తెలిపారు శనివారం నాడు ఏలాంటి ఉపసంహరణలు జరగలేదని ,80మంది పోటీలో ఉన్నారని కమిషనర్ పేర్కొన్నారు.

## విద్యార్థులలో దాగిఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలి..

**తెలంగాణ జనసమితి నియోజకవర్గ ఇన్చార్జ్ కెవి రంగారెడ్డి**

**ఎల్ బి నగర్, జనవరి 31(వార్త వేదిక సూర్య):**
విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో సైతం రాణించాలని తెలంగాణ జనసమితి ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్చార్జి, రాష్ట్ర నాయకులు కె.వి రంగారెడ్డి అన్నారు. చైతన్యపురి లోని జీనియస్ గ్రామర్ స్కూల్ ఆధ్వర్యంలో విమల మెమోరియల్




స్పోర్ట్స్ మీట్ 2026ను సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వార్షిక క్రీడా ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులను క్రీడలలో రాణించేలా పాఠశాల యాజమాన్యం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. మన ప్రాంతం నుండి క్రీడాకారులను తయారు చేయాలని సూచించారు. విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంగా నిర్వహించిన క్రీడా సంబరంలో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో జైహింద్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, అంకుశ రెడ్డి, తక్షీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు రామన్నపేటలో కోర్టుల భవన సముదాయంకు శంకుస్థాపన

**రామన్నపేట:జనవరి 31(వార్తా వేదిక సూర్య):** ఫిబ్రవరి 1, ఆదివారం రోజున రామన్నపేట కోమ్మాయిగూడెం రోడ్డు లో నాలుగు కోర్టుల భవన సముదాయానికి హైకోర్టు న్యాయమూర్తులచే శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్ తెలిపారు.అనంతరం సభ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పుర



ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థి యువజన, రైతు కూలీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.







## కరాటేలో అంతర్జాతీయంగా బంగారు పథకాలు సాధించిన జతీష్

**ఎల్ బి నగర్, జనవరి 31(వార్త వేదిక సూర్య):**
శుక్రవారం 30 జనవరి 2026 నా విశాఖపట్నం నందు కరాటే ఇండియా ఆర్గనైజేషన్ లో భాగమైన యునైటెడ్ షోటోఖాన్ కరాటే డూ ఇండియా మరియు మహిర షోటో ఖాన్ కరాటే డూ ఇండియా వారి సంయుక్త ఆధ్వర్యంలో స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం నందు నిర్వహించిన 9వ ఆల్ స్టైల్స్ ఇన్విటేషనల్ కరాటే చాంపియన్షిప్ 2026 నందు 4 దేశాల మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో నల్లగొండ జిల్లా, మద్దిరాల మండలం, ముకుందాపుర గ్రామానికి చెందిన మీసాల ఎల్లేష్, మమత కుమారుడు మీసాల జతీష్ కటాస్ విభాగంలో బంగారు పతకం మరియు కుమితే విభాగంలో మరో బంగారు పతకాలను సాధించాడు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో విద్యను అభ్యసిస్తూ చిన్నప్పటి నుండి క్రీడలలో చురుగ్గా రాణిస్తూ పాల్గొన్న ప్రతి అంతర్జాతీయ పోటీలలో బంగారు పథకాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకురావడం గర్వకారణం అని కోచ్ మాస్టర్ మహేష్ నాయక్ పలువురు కొనియాడారు.



## మహేశ్వరంలో ఘనంగా ప్రజా గాయకుడు గద్దర్ 77వ జయంతి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్**

**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):**
మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన సాహిత్యం ద్వారా యావత్తు తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసిన విప్లవ కవి గాయకుడు నేడు ప్రజా యుద్ధ నౌక గద్దర్ గుమ్మడి విట్టల్ రావు, 77వ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నాము ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేశ్వరం అగ్రికల్చర్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త మహేశ్వరం గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణ గంటి సుభాష్ . శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యాల దేవేందర్ . మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా. మహేశ్వరం మండల్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడ రాకేష్ ముదిరాజ్.
కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం మండల్ అధ్యక్షులు శెట్టి అశోక్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోల్కొండ సాంబయ్య. గదగూటి జంగయ్య ముదిరాజ్. పుట్ల గారి చందు .గదగూటి మహేందర్ ముదిరాజ్. కాకి మల్లేష్ ముదిరాజ్. మోతే యాదయ్య. రేవల్లే బాలరాజ్. పేయ్యల కృష్ణ .మోతే రాజు. మోతే మైసయ్య. గగనం రాజలింగం. గగనం ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం గడికోటలో ఫిబ్రవరి 2న సీఎం కప్ క్రీడా పోటీలు

**మహేశ్వరం, వార్త వేదిక సూర్య:**
మహేశ్వరం మండల కేంద్రంలోని ఫిబ్రవరి 2న గడికోటలో రెండో విడత సీఎం కప్పు 2026 సంబంధించి జిల్లా కలెక్టర్ అలాగే చైర్మన్ జిల్లా యువజన స్పోర్ట్స్ అథారిటీ రంగారెడ్డి సూచన మేరకు మహేశ్వరం మండలం క్రీడా పోటీలు జరగనున్నాయి, ఈ యొక్క క్రీడలలో విద్యార్థిని. విద్యార్థుల ఏజ్ 18 ఇయర్స్ ఉండాలి వాలీబాల్. కోకో. కబడ్డీ, ఓపెన్ కీటగిరిలలో జరుగుతాయి ఈ క్రీడా పోటీలలో బాయ్స్ అండ్ గర్ల్స్ పాల్గొనవచ్చు మహేశ్వరం మండలం గ్రామపంచాయతీ వారిగా వారి వారి జట్లతో పాల్గొనవలసి ఉంటుంది పాల్గొనన్న టీం సభ్యుల ఆధార్ కార్డుతో పాల్గొనవలసి ఉంటుంది ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలి మరిన్ని వివరాలకు. పి ఆంజనేయులు పిడి ఫోన్ నెంబర్ : 9948067214.



ఎంపీడీవో ఎంఈఓ మహేశ్వరం.

## ట్యాపింగ్ చేయమని ఏ సిఎం చెప్పరు

**ఫోన్ ట్యాపింగ్ పేరుతో రేవంత్ వేధింపులు**

**బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**సిద్దిపేట,వార్త వేదిక సూర్య:** రాజకీయ నేతలకు ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధం లేదని బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఫోన్ నెంబర్లు ఇచ్చి ట్యాప్ చేయమని ఏ ముఖ్యమంత్రి కూడా చెప్పరని అన్నారు. రేవంత్ రెడ్డి అసలు సమస్యలను పక్కదారి పట్టించడం కోసం ఇలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. సిద్దిపేట పట్టణంలోని రంగదాంపల్లి అమర వీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ పేరుతో రెండేళ్ల నుంచి బీఆర్ఎస్‌పై వేధింపులు కొనసాగుతున్నాయి.

తెలంగాణలో సమస్యలను పక్క దారి పట్టించి.. అలీబాబా 40దొంగలు తరహాలో కాంగ్రెస్ నాయకులు అనేక కుంభకోణాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకుల గొంతు నొక్కడం కోసం సిట్ పేరిట కుట్రలు కొనసాగుతున్నారు. రాజకీయ నాయకులకు ట్యాపింగ్‌తో ఎలాంటి సంబంధం ఉండదు. 1875లోనే ట్యాపింగ్‌పై చట్టం వచ్చింది.ఏ ముఖ్యమంత్రి కూడా ట్యాపింగ్ చేయమని ఎవరికి చెప్పరు. ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసం సిట్ వేశారు. విచారణ జరుగుతున్న క్రమంలో వ్యక్తిగత హననం చేసేలా మీడియాకి లీకులు ఇస్తున్నారు. కాంగ్రెస్ కుట్రల నుండి కేసీఆర్ తెలంగాణ తేవడమే నేరమా?. రేవంత్ రెడ్డి కక్షతోనే కేసీఆర్‌కి నోటీసులు ఇస్తూ వేధిస్తున్నారు. రాష్ట్ర మంత్రులు సమ్మక్క సారలమ్మ జాతరకి రమ్మని ఎర్రవెల్లికి వెళ్ళి ఆహ్వానిస్తారు. కానీ, పోలీస్ అధికారులు నంది నగర్ ఇంటి వెళ్లి నోటీసులు ఇస్తారు. ఇది దుర్మార్గమైన చర్య. ప్రతీకార వాంఛతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు. ఎలక్షన్ అఫిడవిట్‌లో హరీష్ రావు అడ్రస్ సిద్దిపేటలో ఉంటే హైదరాబాద్ ఇంటి అడ్రస్‌కి నోటీస్ ఇచ్చారు. కేసీఆర్‌కి మాత్రం హైదరాబాద్‌లో నోటీస్ ఇచ్చారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు శిక్ష వేయడం ఖాయం అని ఘాటు విమర్శలు చేశారు.



## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**జెడ్పీ హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు మహ్మద్ గఫార్**

**మోటకొండూరు/వార్త వేధిక సూర్య :**
పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులంతా బాగా చదివి పాటశాలకు మంచి ఫలితాలను తీసుకురావాలనీ ముత్తిరెడ్డిగుడెం జెడ్పీ హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు మహ్మద్ గపార్ అన్నారు.శనివారం వారు పాఠశాల పదవ తరగతి విద్యార్థులు, పాటశాల ఉపాద్యాయ బృందంతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మట్లాడుతూ రానున్న పదవతరగతి పరీక్షల్లో విద్యార్దులు ఒక ప్రణాళిక ఏర్పాటుచేసుకుని కష్టపడి చదవాలని అన్నారు. మంచి ర్యాంకులు సాధించి ఉత్తమ ఫలితాలతో తల్లితండ్రులకు, ఉపాధ్యయులకు , పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం జయంత, పాండురంగం,ఉమరాణి,జైన్ ఉల్ల ఉద్దిన్,పుష్పాలత,నాగరాజు,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో వడిత్య రమేష్ నాయక్ ప్రత్యేక పూజలు

**దేవరకొండ, జనవరి 31(వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం లోని కొండమల్లేపల్లి మండల పరిధిలో పూజల్లో పాల్గొన రమేష్ నాయక్ ప్రతి ఒక్కరూ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ ,దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడిత్య రమేష్ అన్నారు శనివారం కొండమల్లెపల్లి మండలం చెన్నారం గ్రామంలో జరిగే శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి జాతర ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ దేవరకొండ





నియోజకవర్గం నాయకులు వడిత్య రమేష్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు,సర్పంచ్ రమావత్ తులసిరామ్, మాజీ సర్పంచ్ శీను నాయక్ దామోదర్ రెడ్డి, ఉప సర్పంచ్ కిషన్, ఏర్పుల జనార్దన్,జబ్బర్, అంజి, కృష్ణ రెడ్డి,హరీష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలి

**-శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, కేతావత్ భీల్యానాయక్**

**దేవరకొండ, జనవరి 31(వార్త వేదిక సూర్య):** ప్రతి ఒక్కరూ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ , రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యానాయక్ లు అన్నారు.శుక్రవారం రాత్రి కొండమల్లెపల్లి మండలం చెన్నారం గ్రామంలో జరిగే శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి జాతర ఈసందర్భంగా



మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు,సర్పంచ్ రమావత్ తులసిరామ్, దామోదర్ రెడ్డి, ఉప సర్పంచ్ కిషన్, ఏర్పుల జనార్దన్,జబ్బర్, అంజి, కృష్ణ రెడ్డి,హరీష్,తదితరులు పాల్గొన్నారు

## డిపాజిట్లను, ఈక్విటీలను ఒకే రకంగా చూడాలి

**పన్నుల సమానత్వం పాటిస్తే మంచిది:ఎస్‌బిఐ చీఫ్**

**ముంబయి:** బ్యాంకు డిపాజిట్లు, ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్ల నుంచి వచ్చే రిటర్నులపై పన్ను విషయంలో సమానత్వం ఉండాలని ఎస్‌బిఐ ఛైర్మన్ కోరారు. ఈ మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. మంబయిలో జరిగిన ఓ బ్యాంక్ ఈవెంట్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్ కు ముందు ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పొదుపు సాధనాల విషయంలో ప్రపంచంలో ఎక్కడా అసమానతలు లేవని, భారత్‌లోనూ ఇదే విధానం ఉండాలన్నారు. ప్రస్తుతం బ్యాంకు డిపాజిట్లపై వచ్చే వడ్డీ ఆదాయంపై పన్ను శ్లాబు ప్రకారం 30 శాతం వరకు పన్ను పడుతోంది. అదే లిస్టెడ్ ఈక్విటీలపై లాంగ్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ కింద రూ.1.25 లక్షలు దాటాక 12.5 శాతం, షార్ట్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్‌పై 15-20 శాతం మాత్రమే పన్ను పడుతోంది. ఈ కారణంగానే మదుపుదారులు ఎక్కువ రిటర్నుల కోసం ఈక్విటీ మార్కెట్లవైపు మొగ్గ చూపుతున్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# ఇషాన్ తుఫాన్

- అంతర్జాతీయ టీ20ల్లో తక్కువ బంతుల్లో (1,822) మూడు వేల పరుగులు పూర్తి చేసిన బ్యాటర్‌గా సూర్యకుమార్.
- ద్వైపాక్షిక సిరీసలో ఎక్కువ సిక్సర్లు (69) బాదిన జట్టుగా భారత్.
- న్యూజిలాండ్‌పై టీ20ల్లో అత్యధిక స్కోరు (271) చేసిన జట్టుగా భారత్.
- అంతర్జాతీయ టీ20ల్లో ఎక్కువ పరుగులిచ్చి (51) ఐదు వికెట్లు తీసిన బౌలర్‌గా అర్ష్‌దీప్.

- 4-1తో సిరీస్ కైవసం
- 42 బంతుల్లో శతకం
- చెలరేగిన సూర్య, హార్దిక్
- అర్ష్‌దీప్ పాంచ్ పటాకా
- ఆఖరి టీ20లో కివీస్‌పై భారత్ విజయం

**తిరువనంతపురం:** టీ20 వరల్డ్‌కపనకు ముందు టీమిండియా అదిరే ప్రదర్శనతో ఆకట్టుకుంది. మెగా టోర్నీలో ప్రత్యర్థులారా.. ఇక కాచుకోండి అన్నట్టుగా జట్టులోని పవర్ హిట్టర్లు ఆకాశమే హద్దుగా చెలరేగారు. ఇషాన్ కిషన్ (43 బంతుల్లో 6 ఫోర్లు, 10 సిక్సర్లతో 103) తన టీ20 కెరీర్‌లో తొలి శతకంతో జట్టులో స్థానాన్ని ఖాయం చేసుకోగా.. అటు కెప్టెన్ సూర్యకుమార్ (30 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లతో 63) ఫామ్‌ను కొనసాగించాడు. దీంతో శనివారం న్యూజిలాండ్‌తో జరిగిన ఐదో టీ20లో భారత్ 46 పరుగుల తేడాతో నెగ్గింది. 4-1తో సిరీ?సను ఖాతాలో వేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా భారత్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 271 పరుగులు చేసింది. హార్దిక్ పాండ్యా (17 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సర్లతో 42), అభిషేక్ శర్మ (16 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 30) చెలరేగారు. ఫెర్గూసన్‌కు 2 వికెట్లు దక్కాయి. ఛేదనలో కివీస్ 19.4 ఓవర్లలో 225 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ ఫిన్ అలెన్ (38 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో 80), రచిన్ రవీంద్ర (17 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 30), ఇష్ సోధీ (15 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లతో 33) మాత్రమే రాణించారు. అర్ష్‌దీ?పనకు 5, అక్షర్‌కు 3 వికెట్లు లభించాయి. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఇషాన్.. 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్'గా సూర్యకుమార్ నిలిచారు.







### ఆలెన్ పోరాడినా..:

272 పరుగుల ఛేదనను ఓపెనర్ ఆలెన్ ధాటిగా ఆరంభించాడు. అతడు క్రీజులో ఉన్నంత సేపు కివీస్ పోటీలోనే ఉంది. తొలి ఓవర్‌లో 3 ఫోర్లు.. మూడో ఓవర్‌లో 23 రన్స్ అందించిన ఆలెన్ ధాటికి పవర్‌ప్లేలో కివీస్ 79/1 స్కోరుతో నిలిచింది. ఈ క్రమంలో 22 బంతుల్లోనే ఆలెన్ అర్ధసెంచరీ కూడా పూర్తయింది. తొమ్మిదో ఓవర్‌లో ఆలెన్‌ను అక్షర్ అవుట్ చేయడంతో రెండో వికెట్‌కు రచిన్‌తో కలిసి అందించిన 100 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. రచిన్ కూడా వేగంగా ఆడడంతో కివీస్ పదో ఓవర్‌లో 131/2 స్కోరుతో భారత్‌ను ఒత్తిడిలోకి నెట్టింది. కానీ ఆ తర్వాత అక్షర్, అర్ష్‌దీ?పల ధాటికి వేగంగా వికెట్లను కోల్పోవడం జట్టును దెబ్బతీసింది. చివర్లో సోధీ జోరుగా ఆడి ఓటమి అంతరాన్ని తగ్గించాడు.

### ఎదురుదాడే లక్ష్యంగా..:

టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఇన్నింగ్స్ ఆకాశమే హద్దుగా సాగింది. సొంత మైదానంలోనూ ఓపెనర్ సంజూ శాంసన్ (6) పేలవ ఫామ్ కొనసాగినా.. మరో ఎండ్‌లో అభిషేక్, ఇషాన్, సూర్యకుమార్, హార్దిక్ ధనాధన్ ఆటతో బౌలర్లను ఆడేసుకున్నారు. పవర్‌ప్లేలోనే ఓపెనర్లు వెనుదిరగడంతో ఇషాన్-సూర్య జోడీ కాస్త నెమ్మదించింది. కానీ డ్రింక్స్ విరామం తర్వాత ఇషాన్ ధాటికి ఆట స్వరూపమే మారిపోయింది. ఫెర్గూసన్ ఓవర్‌లో 4,6తో బ్యాట్‌కు పనిచెప్పిన అతను 12వ ఓవర్‌లో 4,4,4,6,4, 6తో 29 రన్స్ రాబట్టాడు. అటు 14వ ఓవర్‌లో సూర్య 4,6,6,6తో 23 రన్స్ అందించడంతో పాటు 26 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేశా డు. అయితే సూర్య వికెట్‌ను శాంట్నర్ తీయడంతో మూడో వికెట్‌కు అత్యధికంగా 137 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. అయినా ఇషాన్ జోరు తగ్గలేదు. 2 వరుస సిక్సర్లతో 42 బంతుల్లోనే తొలి సెంచరీ పూర్తి చేశాడు. ఆ వెంటనే డఫీకి ఇషాన్ చిక్కగా.. డెత్‌ఓవర్లలో హార్దిక్ భారీ షాట్లతో విజృంభించాడు. ఆఖరి ఓవర్‌లో సిక్సర్ బాది హార్దిక్ వెనుదిరగగా, శివమ్ దూబే (7 నాటౌట్) మరో సిక్సర్‌తో భారత్‌కు 21 రన్స్ సమకూరాయి. అటు చివరి 10 ఓవర్లలో జట్టు 169 రన్స్ సాధించడం విశేషం.

### స్కోరుబోర్డు:

భారత్: అభిషేక్ (బి) ఫెర్గూసన్ 30, శాంసన్ (సి) జాకబ్స్ (బి) ఫెర్గూసన్ 6, ఇషాన్ (సి) ఫిలిప్స్ (బి) డఫీ 103, సూర్యకుమార్ (స్టంప్) సీఫర్ట్ (బి) శాంట్నర్ 63, హార్దిక్ (సి) జాకబ్స్ (బి) డఫీ 42, రింకూ (నాటౌట్) 8, దూబే (నాటౌట్) 7; ఎక్స్‌ట్రాలు: 12; మొత్తం: 20 ఓవర్లలో 271/5. వికెట్ల పతనం: 1-31, 2-48, 3-185, 4-233, 5-261. బౌలింగ్: డఫీ 4-0-53-1, జేమిసన్ 4-0-59-1, ఫెర్గూసన్ 4-0-41-2, సోధీ 3-0-48-0, ఫిలిప్స్ 1-0-10-0, శాంట్నర్ 4-0-60-1.

న్యూజిలాండ్: సీఫర్ట్ (సి) హార్దిక్ (బి) అర్ష్‌దీప్ 5, ఆలెన్ (సి) రింకూ (బి) అక్షర్ 80, రచిన్ (సి) అక్షర్ (బి) అర్ష్‌దీప్ 30, ఫిలిప్స్ (సి) రింకూ (బి) అక్షర్ 7, మిచెల్ (బి) అర్ష్‌దీప్ 26, శాంట్నర్ (సి) సూర్యకుమార్ (బి) అర్ష్‌దీప్ 0, జాకబ్స్ (బి) వరుణ్ 7, జేమిసన్ (బి) అర్ష్‌దీప్ 9, సోధీ (సి) అర్ష్‌దీప్ (బి) రింకూ 33, ఫెర్గూసన్ (బి) అక్షర్ 3, డఫీ (నాటౌట్) 9; ఎక్స్‌ట్రాలు: 16; మొత్తం: 19.4 ఓవర్లలో 225 ఆలౌట్; వికెట్ల పతనం: 1-17, 2-117, 3-131, 4-137, 5-137, 6-166, 7-179, 8-180, 9-191, 10-225. బౌలింగ్: అర్ష్‌దీప్ 4-0-51-5, హార్దిక్ 2-0-15-0, బుమ్రా 4-0-58-0, వరుణ్ 4-0-36-1, అక్షర్ 4-0-33-3, అభిషేక్ 1-0-13-0, రింకూ 0.4-0-7-1.

## ఆ విషయంలో సూర్యకు క్రెడిట్ దక్కట్లేదు

**- ఇర్ఫాన్ పఠాన్**

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. దాదాపు ఏడాది కాలంగా ఫామ్ లేమితో ఇబ్బంది పడ్డాడు. కెప్టెన్సీ విషయంలో అజేయంగా నిలుస్తున్నప్పటికీ.. సూర్య బ్యాట్ నుంచి పరుగులు రాకపోవడంతో అభిమానుల నుంచి క్రికెట్ మాజీల వరకు ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టకేలకు న్యూజిలాండ్‌తో సిరీస్‌లో ఫామ్ అందుకుని అద్భుత ప్రదర్శనలు ఇస్తున్నాడు. టీ20 ప్రపంచ కప్ ముందు స్కై ఫామ్ అందుకోవడం కాస్త ఊరటనిచ్చే విషయమే. ఈ నేపథ్యంలో సూర్య కెప్టెన్సీపై టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫార్ పఠాన్ కీలక వ్యాఖ్యలు చేశాడు.

'సూర్యకుమార్ యాదవ్‌కు కెప్టెన్‌గా అద్భుతమైన రికార్డ్ ఉంది. టీ20 ఫార్మాట్లో కెప్టెన్‌గా అతడికి విజయాల శాతం 84. ఇది చాలా ఎక్కువ. కానీ మనం సూర్యకుమార్‌కు ఇవ్వాల్సినంత క్రెడిట్ ఇవ్వడం లేదు. అలాగే సూర్య బౌలర్ల కెప్టెన్. అతడిలో రోహిత్ శర్మ ఛాయలున్నాయి. అతడు బౌలర్లపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తాడు. జట్టు కోసం సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటాడు.

'సూర్యకుమార్ యాదవ్ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలి. కెప్టెన్‌గా అతడు కచ్చితంగా ప్రపంచ కప్ ఆడతాడు. కానీ బ్యాటర్‌గా సూర్య పరుగులు రాబట్టాల్సి ఉంది. అది అతడికి ఎంతో కీలకం' అని ఇర్ఫాన్ విశ్లేషించాడు. కెప్టెన్‌గా సూర్య రికార్డు అద్భుతంగా ఉన్నప్పటికీ.. బ్యాటర్‌గా ఫామ్ లేమితో ఇబ్బంది పడ్డాడు. ముఖ్యంగా 2025లో అతడు తన స్థాయికి తగ్గట్టు ప్రదర్శన చేయలేకపోయాడు. 21 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 218 పరుగులు మాత్రమే చేశాడు. అయితే టీ20 వరల్డ్ కప్ 2026కు ముందు సూర్య తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. న్యూజిలాండ్‌తో రెండు, మూడు టీ20ల్లో వరుసగా రెండు హాఫ్ సెంచరీలు సాధించిన విషయం తెలిసిందే.

## పాకిస్థాన్‌పై వైభవ్ బదులు తీర్చుకుంటాడా?


అండర్-19 వరల్డ్ కప్ 2026లో అసలైన సమరానికి సమయం ఆసన్నమైంది. ఫిబ్రవరి 1వ తేదీన క్రికెట్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే భారత్ వర్సెస్ పాకిస్థాన్ మహా సంగ్రామం జరగనుంది. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌లో అందరి కళ్లు టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీపైనే ఉన్నాయి. ఐపీఎల్ వేలంలో రికార్డు ధర పలికి వార్తల్లో నిలిచిన వైభవ్, ఈ మ్యాచ్‌లో చెలరేగితే భారత్‌కు విజయం నల్లేరుపై నడకే. అయితే పాకిస్థాన్‌పై వైభవ్‌కు ఉన్న గత రికార్డులు మాత్రం అంత ఆశాజనకంగాలేవు. ఈ నేపథ్యంలో పాత లెక్కలు సరిచేయడానికి వైభవ్ సిద్ధమవుతున్నాడు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు పాకిస్థాన్‌పై మూడు అండర్-19 వన్డేలు ఆడాడు. అయితే ఈ మూడు మ్యాచ్‌ల్లో కలిపి అతను చేసిన పరుగులు కేవలం 32 మాత్రమే. సగటు కేవలం 10.66గా ఉంది. గత ఏడాది జరిగిన అండర్-19 ఆసియా కప్ ఫైనల్లో భారత్ ఓడిపోయినప్పుడు, వైభవ్ చేసిన 26 పరుగులే పాకిస్థాన్‌పై అతని అత్యధిక స్కోరు. అంటే, ఒక స్టార్ బ్యాటర్‌గా గుర్తింపు తెచ్చుకున్న వైభవ్‌కు పాక్ ఒక పెద్ద సవాలుగా మారింది. ఈసారి వరల్డ్ కప్ వేదికగా తనపై ఉన్న విమర్శలకు సమాధానం చెప్పడమే కాకుండా, తన వ్యక్తిగత రికార్డును మెరుగుపరుచుకునేందుకు ఇది గొప్ప అవకాశం. పాకిస్థాన్‌ను ఓడించడం కేవలం ప్రతిష్టాత్మకమే కాదు, టెక్నికల్‌గా కూడా భారత్‌కు చాలా ముఖ్యం. రేపటి మ్యాచ్‌లో భారత్ గెలిస్తే, పాకిస్థాన్ టోర్నీ నుంచి దాదాపు నిష్క్రమించినట్టే. ఈ మ్యాచ్ గురించి వైభవ్ సహచర ఆటగాళ్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కెప్టెన్ ఆయుష్ మ్హాత్రే, విహాన్ మల్హోత్రా, అభిజ్ఞాన్ కుండు, దీపేష్ దేవేంద్రన్, హేనిల్ పటేల్ ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ ఆటగా



పరిగణిస్తూనే, తమ అత్యుత్తమ ప్రదర్శన ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఒత్తిడికి లోనుకాకుండా సహజ సిద్ధమైన ఆట ఆడటమే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు. అండర్-19 వరల్డ్ కప్ చరిత్రను తిరగేస్తే భారత్, పాకిస్థాన్ జట్లు ఇప్పటివరకు 10 సార్లు తలపడ్డాయి. విశేషమేమిటంటే..రెండు జట్లు తలో 5 మ్యాచ్‌లు గెలిచి సమానంగా ఉన్నాయి. ఈ రికార్డును బట్టి చూస్తే రేపటి మ్యాచ్ ఎంత హోరాహోరీగా సాగనుందో అర్థం చేసుకోవచ్చు. భారత్ తన ఆరో విజయం కోసం చూస్తుంటే, పాక్ తన ఆధిపత్యాన్ని చాటుకోవాలని తహతహలాడుతోంది. వైభవ్ సూర్యవంశీ క్రీజులో నిలబడితే పాక్ బౌలర్లకు కష్టాలు తప్పవు.

## టీ20 ప్రపంచ కప్ నుంచి పాట్ కమ్మిన్స్ ఔట్!

టీ20 ప్రపంచ కప్ 2026 కోసం ఆస్ట్రేలియా తమ జట్టును ప్రకటించింది. బోర్డు మొదట ప్రాథమిక జట్టును ఎంపిక చేయగా ఇందులో




మాజీ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ కూడా ఉన్నాడు, కానీ తాజాగా ప్రకటించిన జట్టులో అతడి పేరు లేదు. దాంతో కమిన్స్ టోర్నమెంట్ నుండి వైదొలిగాడు. కమ్మిన్స్ మాత్రమే కాదు, ఆస్ట్రేలియా ప్రాథమికంగా ప్రకటించిన జట్టులో తాజాగా 2 మార్పులు చేసింది. జనవరి 31న ప్రకటించిన జట్టులో మార్పులు చేయడానికి చివరి తేదీ అని తెలిపింది. భారత్, శ్రీలంకలో జరగనున్న టీ20 ప్రపంచ కప్ 2026 ప్రారంభానికి మరో వారం రోజులు మాత్రమే ఉన్నాయి. ఫిబ్రవరి 7వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఈ టోర్నమెంట్లో మొత్తం 20 జట్లు ఆడతాయి. వీటిని 5 జట్ల చొప్పున 4 గ్రూపులుగా విభజించారు. ఆస్ట్రేలియా గ్రూప్ దీలో ఉంది. ఈ గ్రూప్లోని అన్ని మ్యాచ్‌లు శ్రీలంకలో జరుగుతాయి. ఆస్ట్రేలియాకు జట్టుకు ముందే పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. పాట్ కమ్మిన్స్ వెన్నునొప్పి (లంబర్ స్ట్రెస్ ఇంజురీ) నుండి కోలుకుంటారని, టీ20 ప్రపంచ కప్లో ఆడతారని మేనేజ్‌మెంట్ భావించింది. ప్రారంభ జట్టులో అతడి పేరు ఉంది. కానీ ప్రధాన జట్టులో అతడి పేరు లేకుండా ప్రకటన చేశారు. పాట్ కమ్మిన్స్ మాత్రమే కాదు, తొలుత జట్టులో ఉన్న మాథ్యూ షార్ట్ కూడా ప్రధాన జట్టులో భాగం కాదు. వీళ్లిద్దరి స్థానంలో మాట్ రెన్షా, బెన్ డ్వార్షుయిస్లను ఆసీస్ జట్టులోకి తీసుకున్నారు. అనుభవజ్ఞుడైన ఆల్ రౌండర్ బౌలర్ కమ్మిన్స్ జట్టుకు దూరమవ్వడం జట్టుకు పెద్ద ఎదురుదెబ్బే, కానీ మిచెల్ మార్ష్ కెప్టెన్సీలోని ఈ జట్టు పటిష్టంగా కనిపిస్తోంది. ఇందులో ట్రావిస్ హెడ్, టీమ్ డేవిడ్, జోష్ ఇంగ్లిస్, కామెరాన్ గ్రీన్, జోష్ హేజిల్ వుడ్, మార్కస్ స్టోయినిస్, గ్లెన్ మాక్స్ వెల్ వంటి స్టార్ ప్లేయర్లు ఉన్నారు. వీరంతా టీ20 ఫార్మాట్లో సత్తా చాటిన క్రికెటర్లు.

### ఆస్ట్రేలియా జట్టు ప్రకటన

మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్లెట్, టిమ్ డేవిడ్, కూపర్ కనోలీ, బెన్ డ్వార్షుయిస్, కామెరాన్ గ్రీన్, ట్రావిస్ హెడ్, జోష్ హేజిల్ వుడ్, నాథన్ ఎల్లిస్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమన్, గ్లెన్ మాక్స్ వెల్, మార్కస్ స్టోయినిస్, మాథ్యూ రెన్షా, ఆడమ్ జంపా.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# నా రాజకీయ ప్రవేశ ప్రభావం పడుతుందనుకున్నా

## జన నాయగన్ విడుదలపై నటుడు విజయ్

విజయ్ హీరోగా నటించిన 'జన నాయగన్' చిత్రం వివాదాల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే దర్శక నిర్మాతలు దీనిపై స్పందించగా.. తాజాగా విజయ్ ఈ విషయంపై మాట్లాడారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'జన నాయగన్'కు ఇలా జరగడం చాలా బాధగా ఉందన్నారు. నా నిర్మాతల గురించి నాకు బాధగా ఉంది. నేను రాజకీయాల్లోకి రావడం వల్లే నా సినిమాకు ఇలా చేస్తున్నారు. నా కారణంగా నిర్మాతలు ఇబ్బంది పడుతున్నారు. రాజకీయరంగంలోకి రాకముందే వీటన్నిటికీ సిద్ధమయ్యాను. నా సినిమాపై ఈ ప్రభావం పడుతుందని ముందే ఊహించాను' అని తెలిపారు. ఈ సినిమా నిర్మాత వెంకట్ కె.నారాయణ కూడా దీని విడుదల ఆలస్యం కావడంపై ఇటీవల బాధపడ్డారు. దశాబ్దాల పాటు అభిమానులను అలరించిన విజయ్‌కు సినిమాల నుంచి మంచి వీడ్కోలు దక్కాలని ఆయన ఆకాంక్షించినట్లు చెప్పారు. కానీ, పరిస్థితి తమ చేయి దాటిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. సెన్సార్ సమస్య వల్ల ఈనెల 9న విడుదల కావాల్సిన 'జన నాయగన్' వాయిదా పడింది. ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు అదే తేదీన మద్రాస్ హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై న్యాయస్థానం తాత్కాలిక స్టే విధించగా.. నిర్మాణసంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సినిమా విడుదల విషయంలో జోక్యానికి



నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం మద్రాసు డివిజన్ బెంచ్‌నే ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది.

ఈనెల 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. మరోసారి దీనిపై విచారణ జరపాలని ఆదేశించింది.

# పల్లెటూరి అమ్మాయిగా ఫరియా అబ్దుల్లా

### భగవంతుడి మూవీలో డిఫరెంట్ రోల్

'జాతిరత్నాలు'తో ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఫరియా అబ్దుల్లా పేరు చెబితే ఇప్పటికీ చాలామందికి చిట్టి పాత్రే గుర్తొస్తుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్ తర్వాత ఆమె కెరీర్ గ్రాఫ్ ఊహించినంత వేగంగా ముందుకెళ్లకపోయినా, ఫరియా మాత్రం తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తూనే ఉంది. మధ్యలో కొన్ని సినిమాలు చేసినా అవి పెద్దగా వర్కౌట్ కాలేదు. అయితే వెండితెరపై బ్రేక్ లేకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం ఆమె యాక్టివిటీ ఎప్పుడూ తగ్గలేదు. గ్లామరస్ ఫోటోలు, వీడియోలతో ఫ్యాన్స్‌కు దగ్గరగానే ఉంటూ తన పాపులారిటీని కంటిన్యూ చేస్తోంది.

ఇప్పటికే తిరువీర్ హీరోగా నటిస్తున్న 'భగవంతుడు' సినిమా టీజర్ విడుదల కావడంతో ఫరియా మళ్లీ చర్చలోకి వచ్చింది. ఈ టీజర్‌లో ఆమె లుక్, పాత్ర డిజైన్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ఒకవైపు సంప్రదాయ పల్లెటూరి అమ్మాయిలా లంగా ఓణీలో కనిపిస్తూనే, మరోవైపు కథ డిమాండ్ మేరకు బోల్డ్ షేడ్స్ ఉన్న సీన్స్‌లోనూ ఆమె కనిపించడం హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రొమాంటిక్ సీన్స్, లిప్‌లాక్ షాట్, చివర్లో రౌడీలకు ఎదురెళ్లే ధీటైన ఎక్స్‌ప్రెషన్స్ చూస్తే, ఫరియాను ఇప్పటివరకు చూసిన ఇమేజ్‌కు పూర్తిగా భిన్నంగా చూపించారని చెప్పొచ్చు.కంటెంట్ బలంగా ఉంటే గ్లామర్ రోల్స్ చేయడంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఫరియా ఇప్పటికే పలుమార్లు చెప్పింది. అదే మాటకు తగ్గట్టుగానే రూరల్ డ్రామాలో ఆమె పాత్రను డిజైన్ చేసినట్లు టీజర్ ద్వారా అర్థమవుతోంది. గ్లామర్‌ను మాత్రమే కాకుండా, ఎమోషన్, ఆగ్రహం, అమాయకత్వం అన్నీ కలిపిన పాత్రగా ఇది కనిపిస్తోంది.





# శ్రీవారిని దర్శించుకున్న అనిల్ రావిపూడి

### తదుపరి చిత్రం వివరాలు త్వరలోనే వెల్లడిస్తా..

టాలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయన దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా వచ్చిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం భారీ విజయం పట్ల కృతజ్ఞతగా స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడానికి ఆయన తిరుమల వచ్చారు.

శ్రీవారి దర్శనం అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడిన అనిల్ రావిపూడి తన తదుపరి ప్రాజెక్ట్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన నెక్స్ట్ మూవీపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని, మరో 10 నుంచి 15 రోజుల్లో అధికారికంగా అప్‌డేట్ ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. ఫిల్మ్ నగర్ సమాచారం ప్రకారం, అనిల్ తన తదుపరి చిత్రాన్ని విక్టరీ వెంకటేష్‌తో చేసే అవకాశం ఉంది. ఇది ఒక భారీ మల్టీస్టారర్ అని, ఇందులో తమిళ స్టార్ కార్తీ లేదా మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నటించే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటివరకు ఎక్కువగా ఎంటర్‌టైన్‌మెంట్ చిత్రాలే అందించిన అనిల్, ఈసారి పూర్తిగా కొత్త జానర్‌లో ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ వేగంగా జరుగుతోంది.

# అమ్మానాన్నల విడాకులు పాఠం నేర్పాయి

### నటి శృతిహాసన్ భావోద్వేగం

కమల్ హాసన్ వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శృతి హాసన్, ప్రస్తుతం స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అయితే, వెండితెరపై ఆమె గ్లామర్ వెనుక ఎంతో కష్టం.. భావోద్వేగమైన గతం ఉందని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో



బయటపెట్టారు. తన తల్లిదండ్రులు కమల్ హాసన్, సారిక విడిపోవడం తన జీవితాన్ని ఎలా మార్చేసిందో శృతి వివరించారు. తల్లిదండ్రుల విడాకుల తర్వాత తన జీవితం ఒక్కసారిగా తలకిందులైందని శృతి చెప్పారు. 'చెన్నైలో మెర్సిడెస్ బెంజ్ కార్లలో తిరిగిన నేను, అమ్మతో కలిసి ముంబై వచ్చాక లోకల్ ట్రైన్లలో ప్రయాణించాల్సి వచ్చింది. లగ్జరీ జీవితాన్ని, అలాగే కష్టాలను కూడా చూశాను' అని ఆమె తెలిపారు. అయితే, ఈ విడాకులు తనకు ఒక గొప్ప జీవిత పాఠాన్ని నేర్పాయని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఒక స్త్రీ ఆర్థికంగా, మానసికంగా స్వతంత్రంగా ఉండటం ఎంత ముఖ్యమో తనకు అప్పుడే అర్థమైందని చెప్పుకొచ్చింది.. 'ఇద్దరు వ్యక్తులు కలిసి సంతోషంగా ఉండలేనప్పుడు, బలవంతంగా ఒకే ఇంట్లో ఉండి నరకం అనుభవించడం కంటే.. విడిపోయి విడిగా సంతోషంగా ఉండటమే మంచిది. అందుకే వారు విడిపోయినందుకు నేను ఒక రకంగా సంతోషించాను' అని శృతి హాసన్ కుండబద్దలు కొట్టారు. మొదట్లో 'ఐరన్ లెగ్' అని విమర్శలు ఎదుర్కొన్నా, తన కష్టంతో నేడు దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణుల్లో ఒకరిగా నిలవడం విశేషం. ప్రజంట్ ఈ మాటలు వైరల్ అవుతున్నాయి.

# చిత్రపరిశ్రమలో సెక్స్ వేధింపులు

### తమ్మారెడ్డి వ్యాఖ్యలతో కుదుపు

చిత్రసీమలో మరోమారు క్యాసింగ్ కౌచ్ దుమారం రేపుతోంది. తాజాగా నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేసిన వ్యాఖ్యలు ఒక్కరిగా చిత్ర పరిశ్రమను కుదిపేశాయి. క్యాస్టింగ్ కౌచ్ లేదని చిరంజీవి అనగనే, గాయని చిన్మయి ఉందనేశారు. 'కాస్టింగ్ కౌచ్' లేదని మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో వేధింపులు లేవని కొట్టిపారేయలేమని ఆయన స్పష్టం చేశారు. అంతే కాదు ఒకప్పుడు జమిందారులు, రాజులు కేవలం అమ్మాయిలను అనుభవించడానికే సినిమాలు తీసేవారని, ఆ పరిస్థితి ఇప్పటికీ కొందరిలో కొనసాగుతోందని ఆయన కుండబద్దలు కొట్టారు. ప్రస్తుతం ఏడాదికి 200 సినిమాలు వస్తున్నాయని, అందులో కొందరు ఎందుకు సినిమాలు తీస్తున్నారో వాళ్లకే తెలియదని.. కేవలం అమ్మాయిలను లోబర్చుకోవడానికే అలాంటి వారు



ఇండస్ట్రీలోకి వస్తుంటారని తమ్మారెడ్డి విమర్శించారు. అయితే, సీరియస్‌గా సినిమాలు తీసే పెద్ద దర్శకులు, నటులు వీటికి దూరంగా ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. గాయని చిన్మయి గురించి మాట్లాడుతూ.. ఆమె వేధింపులపై పోరాడితే నిషేధం విధించడం దారుణమని, ఆమెను చూసి మహిళలు స్ఫూర్తి పొందాలని సూచించారు. పరిశ్రమలో వేధింపులు ఉన్న మాట వాస్తవమే అని, కానీ టాలెంట్ ఉంటే ఎవరూ తొక్కలేరని ఆయన పేర్కొన్నారు. ఎవరికైనా సమస్య వస్తే తాము అండగా ఉంటామని, అందరం కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# మరోమారు జంటగా శివాజీ, లయ

### నేరుగా ఓటిటిలోకి సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని

టాలీవుడ్ సీనియర్ నటీనటులు శివాజీ, లయ చాలా కాలం తర్వాత జంటగా నటించిన క్రైమ్ కామెడీ చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లకు రాకుండా నేరుగా డిజిటల్ వేదికగా విడుదలవుతోంది. అయితే ఈ సినిమా హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఈటీవీ విన్ దక్కించుకోగా తాజాగా స్ట్రీమింగ్ వివరాలను వెల్లడించింది. ఈ సినిమాను ఫిబ్రవరి 12 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ప్రకటించింది.ఒకప్పుడు వెండితెరపై సూపర్ హిట్ జోడీగా పేరు తెచ్చుకున్న శివాజీ, లయ కాంబినేషన్ అనగానే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. 'స్వయంవరం', 'టాటా బిర్లా మధ్యలో లైలా' వంటి చిత్రాల్లో వీరి కెమిస్ట్రీకి మంచి గుర్తింపు దక్కింది. ఇప్పుడు మళ్ళీ ఒక వెరైటీ టైటిల్‌తో, క్రైమ్ ఎలిమెంట్స్ కలిసిన కామెడీ ఎంటర్‌టైనర్‌తో వీరు రాబోతుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని పెంచాయి.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**